Volume VI - Issue V
May 2023

UESI

తెలంగాణ

# విద్యార్థి వెలుగు



## లైఫ్ హ్యాక్స్

సంపాదకీయం

# లైఫ్ హ్యాక్స్

ప్రతి మనిషి తన జీవితం ఆనందంగా ఉండాలని కోరుకుంటాడు. అయితే, సవాళ్ళు, అడ్డంకులు వచ్చినప్పుడు ఆనందం ఆవిరై జీవితం ఒక సవాలుగా మారుతుంది. అయితే, ఈ సవాళ్ళు మన జీవితంలో అత్యంత సహజమైన భాగమని గుర్తుంచుకోవాలి. ఈ సవాళ్ళగుండా వెళ్తున్నప్పుడు అవి మనల్ని మరింత దృఢంగా మారుస్తాయి. ఇలాంటి సమయాల్లో అడ్డంకులను ధీటుగా ఎదుర్కోవడానికి, కష్ట సమయాల్లో ధైర్యంగా ఉండి పట్టుదలతో ముందుకు సాగడానికి కొన్ని విలువైన చిట్కాలు, మెలుకువలు కూడా ఎంతో అవసరం. ఈ చిట్కాలు, మెలుకువలతో, నేర్పుగా అనేక సవాళ్ళు, అడ్డంకులు నుండి బయటపడవచ్చు. జీవితాన్ని మెరుగుపరచే అలాంటి చిట్కాలు లేదా మెలుకువల్నే 'లైఫ్ హ్యాక్స్' అంటాం.

విశ్వాసులు తమ ఐడెంటిటీ, భావోద్వేగాలు, నిర్ణయాలు, స్నేహితులు మరియు కుటుంబ సభ్యులతో సంబంధాలను మెరుగుపరచుకోవడానికి లైఫ్ హ్యాక్‌లను ఎలా ఉపయోగించవచ్చనేదానికి, బానిస నుండి నాయకుడిగా మారిన యోసేపు జీవితం ఒక గొప్ప ఉదాహరణ. తన విశ్వాసం, పట్టుదల కారణంగా బాధలలో, కష్టాలలో సైతం విజయం సాధించగలిగాడు.

యోసేపు జీవితంలోని లైఫ్ హ్యాక్స్‌గా ఉపయోగించబడే అంశాలలో ఒకటి అతని ఐడెంటిటీ. అతని సోదరులు అతన్ని బానిసగా విక్రయించినప్పటికీ, తను ఎన్నడూ తన గుర్తింపును కోల్పోలేదు, తన పట్ల దేవునికి ఉన్న ప్రణాళికలను విశ్వసించడం మానుకోలేదు. తను ఎంతో క్లిష్ట పరిస్థితులలో ఉన్నప్పటికీ విలువలకు కట్టుబడి అట్టి స్థితిలోనే కష్టాలను అధిగమించి పైకి ఎదిగాడు. జీవితంలో మనకు ఎలాంటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా, మనం ఎవరి వారమో, మన శక్తి ఎక్కడ ఉందో మర్చిపోకూడదు అనడానికి ఇది ఒక ఉదాహరణ.

యోసేపు తెలివైన నిర్ణయాలు, ఎమోషన్స్ లైఫ్ హ్యాక్‌లకు మరో ఉదాహరణగా పనిచేస్తాయి. తను కష్టాల మధ్య కూడా మానసికంగా దృఢంగా ఉన్నాడు. తన సోదరుల అసూయ వలన బానిసత్వానికి విక్రయించబడినప్పుడే కాని, జైలులో ఉన్నప్పుడే కాని అతని నిర్ణయాలు, ఎమోషన్స్ దేవుని చేత పరీక్షించబడ్డాయి. అతను తన సోదరులను క్షమించి, అవసరమైన సమయంలో వారు తన వద్దకు వచ్చినప్పుడు కరుణతో, దయతో ప్రవర్తించాడు. అంతే కాకుండా, వివేకాన్ని, పరిణతిని చూపించాడు. ఇది మన భావోద్వేగ స్థితిని గుర్తుంచుకోవాలని మరియు కష్టాలను ఎదుర్కొన్నప్పుడు నిశ్చలంగా, సానుకూలంగా ఉండాలని తెలియజేస్తుంది.

ఇతరులతో సన్నిహితంగా ఉండడానికి, స్నేహితులు, కుటుంబ సభ్యులతో సంబంధాలను మంచిగా అర్థం చేసుకోవడానికి కూడా యోసేపు ఒక రోల్ మోడల్. తాను జైలులో ఖైదీలతో ఉన్నప్పుడూ, అధిపతిగా నియమించబడినప్పుడూ, తర్వాత ఫరోతో కూడా చక్కని సన్నిహిత సంబంధాలను కలిగియున్నాడు. తన జీవితం ద్వారా సంబంధాల ప్రాముఖ్యతను గుర్తించి, శత్రుత్వాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలియజేస్తుంది. కుటుంబం సభ్యులు, స్నేహితులు దేవుడు మనకనుగ్రహించిన విలువైన బహుమతులు. ఈ సంబంధాలను అర్థం చేసుకోవడం ద్వారా మన చుట్టూ ఉన్న వారి పట్ల ప్రేమ, దయ చూపడంతో వచ్చే దేవుని ఆశీర్వాదాలను అనుభవించవచ్చు.

యోసేపు జీవితాన్ని అధ్యయనం చేయడం ద్వారా మన స్వంత జీవితాలను మెరుగుపరచుకోవడానికి ఉపయోగకరమైన లైఫ్ హ్యాక్స్‌లను కనుగొనవచ్చు. ఐడెంటిటీ, భావోద్వేగాలు, నిర్ణయాలు, స్నేహాలు లేదా కుటుంబ సంబంధాలు ఏదైనా సరే, మనల్ని మంచి విశ్వాసులుగా తీర్చిదిద్దడానికి వీటి ద్వారా దేవుడు చాలా క్లిష్టమైన పరిస్థితులను కూడా ఎలా ఉపయోగించగలడు అనేదానికి యోసేపు జీవితం ఒక మంచి ఉదాహరణ.

– **కె. జాన్ భూషణం**, మేనేజింగ్ ఎడిటర్

విద్యార్థి వెలుగు
UESI తెలంగాణ
Volume VI - Issue V, May 2023
A publication of the UESI-TS Publication Trust

## విషయ సూచిక


| | |
|---|---|
| Managing Emotions | 4 |
| స్నేహం | 7 |
| నిర్ణయాలు | 9 |
| నారాయణ్ వామన్ తిలక్ | 11 |
| పూదోట పరిమళాలు | 16 |
| పర్సనల్ ఇవాంజలిజం | 18 |
| కలలు కనుమరుగైపోయే... | 21 |



## EDITORIAL BOARD

Editor and Publisher:
Mr. Dasari Rajesh, Hyderabad
Managing Editor:
Mr. K. John Bhushanam, Hyderabad
Litt.Dept.Secretary: Mr.T.Nani Babu, Hyderabad
**Members:**
Mrs. P. Ruth Vinay, Rangareddy
Mr. S. Simon, Hyderabad
Mrs. P. Raja Kumari, Hyderabad


## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 8985482388
Note:This account is only for VV & Literature purchases

### JUNE THEME - BE TRUE

రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు ప్రతి నెల **10వ తారీఖు లోపల** editorvv2018@gmail.com కు పంపించగలరు.

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. ప్రతి గ్రాడ్యుయేట్, విద్యార్థి, స్టాఫ్ విద్యార్థి వెలుగు మ్యాగజైన్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరుతున్నాం. అలాగే మీ ఇయు, ఇజియఫ్ సభ్యులకు దీన్ని పరిచయం చేస్తారని, ఈ పరిచర్యను ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాం.

2. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి. సాయి (79933 97630) ను సంప్రదించగలరు.

3. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**
**విద్యార్థులకు - రూ. 150/-**
**గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-**
**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**
**విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-**
**సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)**
**ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-**



LIFE HACKS

# Managing Emotions

"Hey! its summer vacation!" shouted Arnav as he saw his friend Rithvik coming to the play area. With full of excitement, he said, "My dad is going to come from the office at 5 p.m. and we are going to the light show at Lumbini Park." After playing for some time, Arnav came back home, got ready by 4:30 p.m., and started waiting at the door for his dad. His dad, Suresh, came home at 7 p.m. from the office. Arnav was very angry with his dad.

He shouted, "Dad, you are always like this…". Suresh tried to explain, "I am sorry, Arnav, let's go to the Inorbit mall and have a nice time". But Arnav was not in a mood to listen. He went to his room and closed the door with a bang. Suresh went to him and said, "Arnav, we missed the light show, but you can enjoy, dashing cars, bowling, and so on in the mall. Tomorrow we will definitely go to the light show". Arnav shouted, "I will not come anywhere now and not even tomorrow". Suresh slapped him.

**Emotions are real**

Sometimes they are difficult to handle. Different words that are related and very close to the word "emotions" are: feelings, attitude, likings, moods and affections. There are slight differences among these. I am not planning to get into the differences in detail, in this short article. Our idea is to

understand emotions in a better way and learn to handle them correctly.

## What are emotions?

Emotions are complex psychological states that are often triggered by external or internal stimuli. In simpler words, emotions are feelings that we experience in response to different situations. They can be positive or negative and range from mild to intense. For example, you might feel happy when you get good marks in a test or sad when your favourite cricket team loses a match.

## Emotions are important


A few examples of emotions are happiness, sadness, fear, surprise, disgust, anger, etc. Typically, we use the word feeling, when we are talking about milder ones and emotions when we are talking about stronger ones. Emotions are important because they help us communicate with others and understand ourselves better. They can also motivate us to take action and make decisions. For example, if you feel nervous about an upcoming exam, you might study hard. Sometimes emotions can be difficult to manage and cause very bad results. Arnav and Suresh, were not able to control their emotions, which spoiled the whole evening for the family. Emotions can be positive or negative.

## Emotions are not sin

The Bible has many examples of emotions. Especially in the Psalms, David expresses his fear, sadness, anger, frustration, etc. Jesus wept at the tomb of Lazarus. God created us with emotions. Emotions themselves are not sin. When man sinned, our emotions, like our minds and bodies, were polluted by our sinful nature. So, we must be controlled by the Holy Spirit and not by our emotions (Eph 5:15–20). James says, "Human anger does not produce the righteousness that God desires" (Jam 1:20). Which means, out-of-control emotions don't produce God-honoring results.

## Handling Emotions

So, what should we do? Emotions are like thermometers. Don't hate them. They help us understand our state. However, we must never take decisions, speak hastily, or act hastily when our emotions are at high. We should wait and better be silent. Someone once said that when you are very angry, count from 1 to 50 and then decide what to do. We must recognise our emotions and bring them to God in prayer. We must depend on the Holy Spirit. He will help us act according to the Scriptural truths and God's mind rather than our emotions.We will find comfort in his presence, which will help us forgive others and strengthen our desire to seek forgiveness from others. Sharing our emotions with godly parents, spouses, spiritual friends, and mentors, would also help us to act Scripturally rather than emotionally.



## Emotions to construct others


God used his emotions (like love or mercy) in a positive way for our benefit. He is our model. Fruit of the spirit (Gal 5:23) is full of positive emotions. Love, joy, patience, kindness, gentleness... We should use these emotions to construct and help others with them, and we should show Jesus to the world. We should control negative emotions with the help of God and use positive emotions for God's purposes. The bottom line is, we must never speak, act, react, or take decisions under the control of emotions. Rather, we must speak, act, react, or take decisions scripturally, under the guidance of the Holy Spirit. God will help us all grow in his likeness as we depend on Him.

**- Kodandaram,**
Hyderabad

✦✦✦✦✦✦✦✦



# స్నేహం



## స్నేహం గొప్ప వరం

స్నేహం... ఈ పదం అందరికి చిరపరచితమే. ఈ ప్రపంచంలో దాదాపుగా అందరికి ఒకరో ఇద్దరో తప్పక స్నేహితులుంటారు. స్నేహితులు లేని జీవితం ఎంతో డల్‌గా మీనింగ్ లె స్‌గా ఎటువంటి నిరీక్షణ లేకుండా ఉంటుంది. స్నేహితులు ఉన్నవారే ఎప్పుడు ఉత్సాహంగా, చాలా నిశ్చింతగా ఉండడం మనం గమనిస్తాం. ప్రతిఒక్కరు తమ జీవితంలో మంచి స్నేహితుడి కలిగి ఉండటానికి మించిన గొప్పవరం ఇంకొకటి లేదు. అయితే, బహు మంది స్నేహితులు గల వారు నష్టపోవును అని సామెతల గ్రంథంలో చదువుతాం. అంతేకాదు, నిజమైన స్నేహితుడు సహోదరుని కంటే ఎక్కువగా హత్తియుండునని, మేలు కొరకు గాయము చేయునని, విడువక ప్రేమించునని, దుర్దశలో అట్టివాడు సహోదరుల ంగా ఉండునని మనం చూస్తాం (సామెతలు 18:24). అసలు ఎట్టివారితో స్నేహం చేయాలో ఎవరితో చేయాలో ఎవరితో చేయకూడదో కూడా బైబిల్ స్పషంగా బోధించుచున్నది (సామె 4:10-15). దుష్టసాంగత్యము మంచి నడవడిని చెరుపుతుందని 1 కొరింథీ 15:33లో ఉంది.

## స్నేహం పరిధులు లేనిది

స్నేహానికి పరిధులు లేవు. కులం, మతం, ధనిక పేద అని భేధములు, నాది నీది అని తేడాలు లేకుండా ఒకరివి మరొకరు వాడుకోవడం, కలిసి తినడం, బాధలు కూడా పంచుకోవడం జరుగుతుంది. స్నేహమంటే కొంతమందికి అది ఒక తియ్యని జ్ఞాపకం, మరికొందిరి కి ఒక పీడకల. దావీదుకు యోనాతాను జ్ఞాపకాలు చాలా మధురమైనవి. ఇద్దరూ బలమైన మరియు శాశ్వతమైన స్నేహాన్ని కలిగియున్నారు. యోనాతాను చనిపోయిన తరువాత దావీదు రాజు అయినప్పుడు వారి స్నేహాన్ని బట్టి యోనాతాను కుమారుడైన మెఫీబోషెతు పట్ల దయ చూపాడు. మెఫీబోషెతును



తన రాజభవనంలోనికి ఆహ్వానించి రాజు భోజన బల్ల యొద్ద కూర్చోనిచ్చాడు. అంతేకాకుండా, అతనికి వ్యవసాయం చేసుకోవడానికి భూమిని, జీవించడానికి పోషణ ఇచ్చాడు. పేదరికంలో జీవిస్తున్న మెఫీబోషెతుకు ఇది గొప్ప ఆశీర్వాదం. దావీదు, యోనాతానుల స్నేహం నిజమైన స్నేహానికి నిదర్శనం మరియు ఇతరులతో బలమైన సంబంధాలను పెంపొందించుకోవడం యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తు చేస్తుంది. మంచి స్నేహానికి దావీదు యోనాతానులు ఒక మంచి ఉదాహరణ, స్ఫూర్తి.

## అప్రమత్తం అవసరం

దేవుని ఎరిగిన వారు కూడా చెడు స్నేహాలకు అతీతులు కారని అర్థం చేసుకోవాలి. చెడ్డ వ్యక్తులతో స్నేహం చేసిన యెహోషాపాతు జీవితం ప్రమాదంలోకి వెళ్ళడం, నష్టపోవడం చూస్తాం. ఇశ్రాయేలు రాజైన ఆహాబుతో స్నేహం చేసినప్పుడు, ఆహాబు సిరియా రాజుతో యుద్ధం చేయుటకు నాతో కూడా నీవు వచ్చెదవా అని అడిగి



నప్పుడు యెహోషాపాతు,"నేను నీ వాడనే, నా జనులు నీ జనులే, నా గుఱ్ఱములు నీ గుఱ్ఱములే" అని ఇశ్రాయేలు రాజుతో చెప్పి యుద్ధానికి వెళ్ళాడు. అహాబు తెలివిగా నేను మారువేషం వేసుకొని యుద్ధంలో ప్రవేశిస్తాను, నీవు నీ వస్త్రములే అంటే రాజు దుస్తులే వేసికొని యుద్ధమునకు రమ్మన్నాడు.

యుద్ధములో శత్రువులు యెహోషాపాతే ఇశ్రాయేలు రాజు అనుకొని అతని మీద గురి నిలిపి బాణాలు వేస్తున్నప్పుడు అతడు యెహోవాకు మొఱ్ఱపెట్టుకోవడం వల్ల దేవుడు అతడిని తప్పిస్తాడు (2 దిన 18:31). లేకపోతే, యెహోషాపాతు చనిపోయి ఉండేవాడు. ఇలాగు ఆహాబు తన ప్రాణమును ప్రమాదంలోకి నెట్టడం మనం గమనించవచ్చు. అంతేకాకుండా, స్నేహం కొద్ది తన కుమారుడికి అహాబు కుమార్తె అతల్యాతో పెండ్లి చేయడం వల్ల చెడ్డదైన అతల్యా యూదా రాజు కుమారులందరిని చంపివేసి వారి వంశమునే అంతం చేయాలని చూసిన క్రూరురాలు. యెహోషాపాతు యెహోవాను ప్రేమించి దావీదు వలె నడుచుకోవడం వల్ల దేవుని అనుగ్రహం పొందగలిగాడు కాని చాలా నష్టపోయాడు.

ప్రతి సంబంధానికి పునాది స్నేహమనే చెప్పుకోవాలి. నీవు ఎలాంటి వారితో స్నేహం చేస్తున్నావు? వివాహ సంబంధాలు ఎవరితో పెట్టుకుంటున్నావు? అహాబు యెహోషాపాతుల స్నేహం మనకు ఒక గుణపాఠం.

ఎంతో మంది యవ్వనస్థులు చెడ్డ స్నేహాలు వల్ల పలు విధాలుగా చెడిపోయి నష్టపడి జైలులో మగ్గుతున్నారు, జీవితాన్నే కోల్పోతున్నారు. యెహోషాపాతును గమనించి నప్పుడు దేవుని ఎరిగిన వారు చెడు స్నేహాలకు అతీతులు కారని అర్థం చేసుకోవాలి. చెడు స్నేహాలు విశ్వాసి ఆత్మీయ జీవితంపై ప్రతికూల ప్రభావం చూపడమే కాకుండా యెహోషాపాతు ప్రాణానికి ముప్పు వచ్చినట్లు మనకు జరగవచ్చు.

## ముగింపు

మన సహవాసం లేక స్నేహం దేవునితో ఉన్నప్పుడు చెడు స్నేహాలకు దూరంగా ఉండోచ్చు. కాబట్టి, మనం కూడా దావీదు వలె తోటి వారికి మంచి స్నేహితులుగా ఉంటే ఇతరులకు మనం స్ఫూర్తిగా నిలువవచ్చు. దేవుని బిడ్డల మైన మనం మనలను మనం కాచుకుంటూ చెడు మార్గంలో ఉన్నవారిని ప్రభువు యొద్దకు నడిపించుటకు మంచి స్నేహితులంగా ఉందాం.

**– భానుశ్రీ జయబాబు,**
హైదరాబాద్



# నిర్ణయాలు

"నిర్ణయాలు తీసుకోవడంకంటే క్లిష్టమైనది మరొకటి లేదు, కాబట్టి నిర్ణయాలు తీసుకోవడం ఎలాగో తెలిసివుండడమనేది అత్యంత విలువైన నిధి" అని 19వ శతాబ్దపు ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ బొనెపార్ట్ అన్నాడు.

నిర్ణయాలు తీసుకోవడమనేది సులభమైనా, కష్టమైనా, అది అనివార్యమైనది. ప్రతిరోజూ, మనం ఏమి ధరించాలి, తినాలి వంటి చిన్న వాటి నుండి, కెరీర్ లేదా జీవిత భాగస్వామిని ఎంచుకోవడం వంటి జీవితాన్ని మార్చే వాటి వరకు లెక్కలేనన్ని నిర్ణయాలు తీసుకుంటాము. మనం తీసుకునే ప్రతి నిర్ణయం పర్యవసానం కలిగి ఉంటుంది గనుక మనం నిర్ణయాలు చేసే ముందు లాభనష్టాలను బేరీజు వేసుకోవడం చాలా అవసరం.

## నిర్ణయం అంటే ఏమిటి?

జీవితంలో ఎద్దైన ఒక పని చేయడానికి అందుబాటులో ఉన్న సమాచారం మరియు పర్యవసానాలను జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత రెండు లేదా అంతకంటే ఎక్కువ ఆప్షన్‌ల మధ్య ఎంపిక చేసుకునే ప్రక్రియనే 'నిర్ణయం' అని అంటారు.

## నిర్ణయాలు చేసేటప్పుడు...

అన్ని నిర్ణయాలు సరైనవి కావని గుర్తుంచుకోవడం ముఖ్యం. ప్రస్తుత సమాజంలో ఎవరి నిర్ణయం వారిది. చిన్న పిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు ఎవరి ఇష్టం వారిది. సొంతగా నిర్ణయాలు తీసుకొంటున్నారు. మరి క్రైస్తవులంగా, వ్యక్తిగతంగా, కుటుంబంగా, సామాజికంగా సవాళ్ళు ఎదుర్కొనే విషయంలో, మన ప్రవర్తన కాపాడుకొనే విషయంలో నిజ జీవితంలో ఏలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నాం? సలహా నిమిత్తం ఎవరిని సంప్రదిస్తున్నాం? మన మాదిరి ఎవరు అని ప్రశ్నించుకోవాలి?

## మన నిర్ణయాలు ఏలా ఉన్నాయి?

నిర్ణయాలు మన సొంతవైనప్పుడు వచ్చే పర్యవసానాలు, నిర్ణయం మన యజమానుడైన దేవునిదైతే వచ్చే పర్యవసానాలను మనం చూడాలి.

మన చేసే నిర్ణయాలు విఫలమైతే, జీవితంలో నెమ్మది లేని స్థితి, ఆత్మలో తృప్తి లేని జీవితాన్ని కలిగియుంటాం.

సాతానుడు కూడా మనలను సరైన నిర్ణయాలు చేయకుండా హ్యాక్ చేస్తాడు. మనకున్న ఆశలను

బట్టి, కోరికలను బట్టి, మనకున్న తలంపులను బట్టి సాతాను మనలను హ్యాక్ చేస్తాడు.

ముఖ్యంగా యౌవనస్తులుగా ఉన్న విద్యార్థులను సాతాను ఎంతో చాకచాక్యంగా తన వలలో వేసుకుంటాడు. ఆకర్షణ, ఆశలు చూపి సరైన నిర్ణయాలు చేయకుండా చూపులలో, మాటలలో, క్రియలలో తప్పిపోయే విధంగా చేస్తాడు.

అదే, దేవునితో కలిసి తీసుకునే నిర్ణయాలు మనకు నిజ దేవునితో సంతోషం, సమాధానం, నెమ్మది, శాంతి, ఆత్మలో తృప్తిని ఇస్తాయి. కుటుంబానికి, సహవాసానికి, రాబోయే తరాలకు చరిత్రలో నిలిచేపోయే మాదిరి కరమైన వారసత్వాన్ని అందించే నిర్ణయాలుగా మారతాయి.

కావున సాతాను వలలో చిక్కుకొనకుండా దేవుని మీద ఆధారపడి నిర్ణయాలు చేస్తే ఆత్మీయంగా పరిపూర్ణమైన వ్యక్తులమౌతాం. ఎవరి సమక్షంలో మన నిర్ణయాలు జరుగుతున్నాయి?

### నా ఇష్ట ప్రకారం కాదు...

యేసు క్రీస్తు ప్రభువు సమాజానికి చూపిన చక్కటి మాదిరి మనం గమనించినట్లయితే, కానా వివాహంలో తండ్రియైన దేవుని మీద ఎలా ఆధాపడినాడో (యోహాను 2:1-11), అదే విధంగా యేసు ప్రభువు గెత్సెమనె తోటికి వచ్చినప్పుడు, "తండ్రి సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్ద నుండి తొలిగిపోనిమ్ము అయినను నా యిష్ట ప్రకారం కాదు నీ చిత్త ప్రకారమే కానిమ్మని" ప్రార్థించాడు (మత్తయి 26:39).

కావున యేసు క్రీస్తు ప్రతి చిన్న విషయంలో తండ్రి మీద ఆధారపడి ఆయన చిత్తాన్ని చేయడానికి మాత్రమే యిష్టపడినాడు, కష్టమని తెలిసిన దేవుని చిత్తానికి అప్పగించుకున్నాడు. ఆయన శిష్యులకు మాదిరికరంగా ఉన్నాడు. మనం కూడా తోటి వారిని మరియు మన క్రింద ఉన్న సెకండ్ లైన్ లీడర్స్‌ను ప్రేమిస్తూ, ఏ పని చేయాలన్న సరైన నిర్ణయాలు తీసుకోవాలని నేర్పిస్తూ నేర్చుకోవాలి.

### ముగింపు

దేవునిపై ఆధారపడి జ్ఞానయుక్తమైన నిర్ణయాలు తీసుకోవడం తెలివైన ఎంపిక. ఒకవేళ మనం ఆయన మీద ఆధారపడి నిర్ణయాలు తీసుకోక ఎంతో సమర్థులమని భావించి ఎలా పడితే అలా నిర్ణయాలు తీసుకుంటే నష్టపోతాం. అంతేకాకుండా. దేవుని నిర్ణయమే మన నిర్ణయమైతే సాతాను మనలను ఏ విషయంలో హ్యాక్ చేయలేడు.

– పి. నరేందర్, సంగారెడ్డి

✦✦✦✦✦✦✦✦

## ఏప్రిల్'23 పజిల్ – మీకా గ్రంథము (1-4 అధ్యాయాలు)

**జవాబులు**

**అడ్డం**

1. పరిశుద్ధాలయము
2. ప్రభువగు యెహోవా
3. మరుగు
4. ఉన్నత స్థలము
8. క్షేమ సాధనములు
10. కట్టు పంచె
11. మోసపు క్రియలు
13. యూదా రాజులు
16. విడుదలకై – కోలు
17. మధ్యవర్తి
18. గొప్ప అపాయకాలము
20. న్యాయ్యము
21. బలమైన
23. లంచము
24. యెహోవా సమాజములో
25. షోమ్రోను

**నిలువు**

1. పర్వతములు
2. ప్రతిమలు
5. సామెత
6. మోరష్తీయుడు
7. అపవిత్ర క్రియలు
9. ప్రకటన
12. మచ్చు కత్తులు
14. రాళ్ళ కుప్పవలె
15. శాశ్వత కాలము
16. యెరూషలేములోనివి
19. తలంపులు
22. బబులోను

విజేత: **మహేశ్వరి, స్టడీ సెంటర్**



# నారాయణ్ వామన్ తిలక్

**(1861-1919)**

## క్రైస్తవ మరాఠీ కవి

నారాయణ్ వామన్ తిలక్ ఆధునిక మహారాష్ట్ర చరిత్రలో చెరగని ముద్ర వేసిన 19వ శతాబ్దపు క్రైస్తవ మరాఠీ కవి. అతడు మహారాష్ట్రకు చెందిన ఐదుగురు ప్రముఖ కవులలో (పంచ కవి) ఒకనిగా పరిగణించబడ్డాడు. మరాఠీ క్రైస్తవ సమాజంలోనే కాకుండా మరాఠీ సాహిత్యంలో కూడా గౌరవనీయమైన స్థానాన్ని పొందాడు. ప్రకృతిపై తిలక్ రచించిన పద్యాలు మహారాష్ట్రలోని పాఠశాలల్లో ఇప్పటికీ బోధించబడుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అతడు క్రీస్తును విశ్వసించిన తర్వాత మరాఠీలో రాసిన కీర్తనలు ఈనాటికీ క్యాథలిక్ మరియు ప్రొటెస్టంట్ చర్చిలలో పాడబడుతున్నాయి.

### తిలక్ కుటుంబ జీవితం

నారాయణ్ తిలక్ 6 డిసెంబర్, 1861న కొంకణ్ ప్రాంతంలోని తన తల్లితండ్రుల గ్రామమైన కరంజ్‌గావ్‌లో జన్మించారు. పండిత రమాబాయి వలె, తిలక్ కూడా చిత్పవన్ బ్రాహ్మణ సమాజానికి చెందినవారు. అతను నాసిక్‌లో సంస్కృతం అభ్యసించాడు మరియు 1880లో మనుబాయి (మణికర్ణిక) గోఖలేను వివాహం చేసుకున్నాడు. ఈ మనుబాయి వివాహం తర్వాత లక్ష్మీబాయి అని పేరు పెట్టబడింది మరియు మరాఠీ సాహిత్యంలో అత్యుత్తమ స్వీయచరిత్ర రచయితలలో ఒకరిగా గుర్తించబడింది.

### ఉద్యోగ జీవితం మరియు క్రీస్తుతో పరిచయం

వారి వివాహం తర్వాత పదకొండు సంవత్సరాల పాటు తిలక్ నాగ్‌పూర్, ముంబై, వాణి మరియు ముర్బాద్ వంటి ప్రదేశాలలో కీర్తంకర్‌గా, ఉపాధ్యాయునిగా వివిధ ఉద్యోగాలు చేసారు. 1883లో అతను మతానికి అంకితమైన 'రిషి' అనే పత్రికకు సంపాదకత్వం వహించాడు. ఒకసారి ఒక క్రైస్తవుడు అతనికి పవిత్ర బైబిల్ కాపీని అందించాడు, ఆ తర్వాత అతడు క్రీస్తును గూర్చి అధ్యయనం చేయడంలో ఆసక్తిని పెంచుకున్నాడు. క్రమంగా, అతను యేసుక్రీస్తును ఇష్టపడటం ప్రారంభించాడు మరియు 1895లో ఆయనను తన స్వంత రక్షకునిగా స్వీకరించాడు. అతను తన శేష జీవితాన్ని యేసుక్రీస్తు సేవకు అంకితం చేశాడు.


### మరాఠీ క్రైస్తవ సమాజంలో పరిచర్య

మరాఠీ క్రైస్తవులు తమ స్థానిక సామాజిక-సాంస్కృతిక సంప్రదాయాలను వదులుకోకుండా క్రీస్తును అనుసరించడం సాధ్యమేనని తిలక్ తన స్వంత ఉదాహరణతో నిరూపించారు. అతను యేసు-కేంద్రీకృత భజనలు, కీర్తనలు మరియు

ఇతిహాసాలు కంపోజ్ చేయడం ద్వారా వారి ఆధ్యాత్మిక అవసరాలను తీర్చాడు. 19వ మరియు 20వ శతాబ్దాలలో వేలాది మంది క్రైస్తవ మతాన్ని స్వీకరించిన అహ్మద్‌నగర్, పూణే, నాసిక్ మరియు ఔరంగాబాద్ జిల్లాలలోని చర్చిలలో పాశ్చాత్య ఆరాధనలను నిరోధించడంలో ఇది చాలా వరకు సహాయపడింది.

**తిలక్ సతీమణి లక్ష్మీబాయి క్రీస్తును విశ్వసించుట**

లక్ష్మీబాయి యొక్క 'స్మృతిచిత్రే', సంస్కృత పండితుడైన భర్త క్రైస్తవ మతాన్ని స్వీకరించినప్పుడు ఆమెలో జరిగిన అలజడిని వివరిస్తుంది. అతను మతం మారిన తర్వాత అతని దగ్గరి బంధువులు మరియు సమాజంచే బహిష్కరించబడ్డాడు మరియు దాదాపు నాలుగు సంవత్సరాలు అతని భార్య మరియు కుమారుడు దేవదత్తా నుండి దూరంగా ఉండవలసి వచ్చింది.




1890లో, లక్ష్మీ బాయి తన కుటుంబ సభ్యులను ధిక్కరించి, కుమారునితో తన భర్త వద్దకు వచ్చింది. అయినప్పటికీ, ఆమె తర్వాత కూడా కొంత కాలం పాటు తన సాంప్రదాయక ఆచారాలను కొనసాగించింది మరియు అంటరాని ఇతర దిగువ కులాలకు చెందిన వ్యక్తులతో సంబంధాలు కలిగి ఉండటానికి నిరాకరించింది.

ఒకసారి, తీవ్రమైన నీటి కొరత ఏర్పడింది మరియు లక్ష్మీబాయి ఒక ముస్లిం మహిళ ఇచ్చిన నీటిని తాగవలసి వచ్చింది. క్రమంగా, లక్ష్మీబాయి అంటరాని వర్గాల ప్రజలు అందించే ఆహారాన్ని స్వీకరించడం ప్రారంభించింది. తన భర్తతో చేరిన ఒక సంవత్సరం తర్వాత, ఆమె కూడా క్రీస్తును తన రక్షకునిగా అంగీకరించింది. తమ జీవిత చరిత్రను మరియు 19వ శతాబ్దపు మహారాష్ట్రలో ఉన్న సామాజిక పరిస్థితులను అద్దం పట్టేలా లక్ష్మీబాయి 'స్మృతిచిత్రే' అనే తన స్వీయ చరిత్రలో వివరించారు.

**తిలక్ వ్యక్తిత్వం**

తిలక్ వ్యక్తిత్వాన్ని 'స్మృతిచిత్రే' లేకుండా పూర్తిగా అర్థం చేసుకోలేము. వివాహితుడైనప్పటికీ, తిలక్ ఒక సన్యాసి వలె భౌతిక అంశాల పట్ల తక్కువ శ్రద్ధ చూపేవారు. అతడు ఒక నిజమైన 'క్రైస్తవుడు'. సమాజంలోని అణగారిన వర్గాల పట్ల దయగలవాడు, తిలక్ దంపతులు ఇద్దరు అనాథ బాలికలను దత్తత తీసుకుని తమ సొంత కూతుళ్లుగా పెంచుకున్న సంఘటన వారి ఔదార్యానికి అద్దం పడ్తుంది.

తిలక్ యొక్క బహుముఖ వ్యక్తిత్వానికి అనేక కోణాలు ఉన్నాయి. నిజమైన జాతీయవాది తిలక్ తన మాతృభూమిని మరియు స్థానిక సంస్కృతిని అమితంగా ఇష్టపడేవారు. క్రైస్తవ మతాన్ని స్వీకరించిన తర్వాత సంపూర్ణ భారతీయ క్రైస్తవుడిగా జీవించడానికి ప్రయత్నించారు.

మహారాష్ట్రలో కొత్తగా మారిన మరాఠీ మాట్లాడే క్రైస్తవుల కోసం తిలక్ ఒక ప్రత్యేకమైన ఆధ్యాత్మిక-సాంస్కృతిక ఉద్యమాన్ని రూపొందించారు. ఈనాటికీ మహారాష్ట్రలోని చర్చిలలో హార్మోనియం, తాళాలు మరియు తబలా వంటి సంగీత వాయిద్యాలతోపాటు తిలక్ యొక్క భజనలు మరియు అభంగ్‌లు పాడబడడం, మరాఠీ క్రైస్తవ సమాజానికి తిలక్ అందించిన గొప్ప సహకారం.

**తిలక్ రచనలు**

తిలక్ మేథో సంపత్తి పెద్ద సంఖ్యలో అతను రచించిన కవితలు మరియు ఇతర సాహిత్య రచనలలో ప్రతిబింబిస్తుంది. రెవ.భాస్కర్ ఉజాగారే 1914లో 'తిలకంచి కవిత' (తిలక్ కవిత్వం) అనే పేరుతో 84 కవితల సంకలనానికి సంపాదకత్వం వహించారు. లోకమాన్య తిలక్‌కి అత్యంత సన్నిహితుడైన నరసింహ చింతామణి కేల్కర్ ఈ కవితా సంకలనానికి ముందుమాట రాశారు.

తిలక్ యొక్క ఇతర ప్రసిద్ధ రచన క్రైస్తవ బైబిల్ ఆధారంగా పూర్తిగా భారతీయ సంప్రదాయం ప్రకారం ఒక ఇతిహాసం రూపొందించబడింది. ఇది ఇటాలియన్ జెస్యూట్ జోసెఫ్ బెస్చి అలియాస్ విర్మమునివర్ రాసిన తమిళ ఇతిహాసం 'టెంబవాణి'తో మరియు 17వ శతాబ్దపు మరాఠీ ఇతిహాసం ఫాదర్ థామస్ స్టీఫెన్స్ రాసిన

> ఒక క్రైస్తవుడు క్రీస్తులా ఉండాలి మరియు ఒక భారతీయ క్రైస్తవుడు ప్రాచ్య క్రీస్తు వలె ఉండాలి

'క్రిస్ట్‌పురాన్'తో సారూప్యతను కలిగి ఉంది. ఫాదర్ బెస్చి మరియు ఫాదర్ స్టీఫెన్స్ ఇద్దరూ విదేశీయులు, వారు ప్రాంతీయ భాషలలో క్రైస్తవ ఇతివృత్తాల ఆధారంగా ఇతిహాసాలు రచించారు. తిలక్ ఇదే పద్ధతిలో ఒక ఇతిహాసం రచించిన మొదటి భారతీయ క్రైస్తవ మిషనరీ.

**'క్రిష్టయానా' (Christayana)**

భారతీయ క్రైస్తవ ఆరాధనలు స్థానిక సంస్కృతి మరియు సంప్రదాయాలలో లోతుగా పాతుకుపోవాలని తిలక్ కోరుకున్నారు – ఐదు దశాబ్దాల తర్వాత రెండవ వాటికన్ కౌన్సిల్ ఈ సూత్రాన్ని నొక్కిచెప్పింది. ఆ ప్రయత్నంలో భాగమే 'క్రిష్టయానా' అనే ఇతిహాసం. తిలక్ 1910లో 'క్రిష్టయానా' రాయడం ప్రారంభించాడు. చాలా సార్లు, అతను తన ఇంటిని విడిచిపెట్టి, సతారా జిల్లాలోని పంచగని మరియు భుజ్ వంటి ప్రదేశాలలో నివసిస్తూ ఈ మిషన్‌కు పూర్తిగా అంకితమయ్యాడు. తన జీవిత చరమాంకంలో అతను అదే ప్రయోజనం కోసం తన కుటుంబంతో సతారా పట్టణంలో స్థిరపడ్డాడు. కానీ ఇతిహాసం పూర్తి చేయాలనే అతని కోరిక నెరవేరలేదు. అతను చనిపోయే ముందు 10 అధ్యాయాలు మరియు 11వ అధ్యాయంలో కొంత భాగాన్ని మాత్రమే పూర్తి చేయగలిగాడు.

అతను మరణించిన పన్నెండేళ్ల తర్వాత – 1931లో – లక్ష్మీబాయి తన భర్త యొక్క అసంపూర్ణ పనిని పూర్తి చేయాలని నిర్ణయించుకుంది. తరువాతి ఐదేళ్లలో, ఆమె 64 అధ్యాయాలను జోడించింది. ఆమె మరణానంతరం, వారి కుమారుడు దేవదత్తా ముగింపు 76వ అధ్యాయాన్ని రచించాడు. 1938లో ఎట్టకేలకు 'క్రిష్టయానా' అనే ఇతిహాసం ప్రచురించబడింది. దీనికి ప్రముఖ కవి ఎస్ కె కనేత్కర్ సంపాదకత్వం వహించారు.

భజనలు పాడటం మరియు చర్చిలలో కీర్తనలు నిర్వహించడం వంటి భారతీయ ఆరాధనా విధానాలను పరిచయం చేయడంలో అతని కాలంలో తిలక్ ఒక అరుదైన విజయం సాధించాడు. అతను అభంగాల సంకలనం పై తన పుస్తకానికి ముందుమాటలో ఇలా రాశాడు, ''భజనలు పాడటం మరియు పురాణాల నుండి కథలు చెప్పడం అనేది మతాన్ని ప్రచారం చేసే సాంప్రదాయిక మార్గాలు. ఇవి ప్రజలచే ప్రశంసించబడతాయి మరియు సమర్థించబడతాయి.'' అతని ప్రయత్నాలు మహారాష్ట్రలో గొప్ప ఫలితాలను అందించాయి. ఇప్పటికీ కాథలిక్ మరియు ప్రొటెస్టంట్ చర్చిలలోని విశ్వాసులు దీనిని అనుసరిస్తూనే ఉన్నారు

క్రైస్తవ మతంలోకి మారడం అంటే వేరే దేశానికి వలస వెళ్లడం కాదని, మతం మారిన తర్వాత కూడా ప్రజలు తమ ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపును నిలుపుకోవాలని తిలక్ అభిప్రాయపడ్డారు. అతను నిజంగా భారతీయ సంస్కృతిలో గర్వించదగిన జాతీయవాద మిషనరీ. తన జీవితంలోని తరువాతి సంవత్సరాల్లో పరిత్యాగానికి ప్రతీకగా ఊదా రంగు దుస్తులను మాత్రమే ధరించాడు.

అతను మతం మారడానికి ముందు, ఒక స్నేహితుడు తిలక్‌ని ఇలా అడిగాడు: "మీరు క్రైస్తవులైన తర్వాత మీ తీవ్రమైన దేశభక్తి అలాగే ఉంటుందా?" ఈ ప్రశ్నకు సమాధానంగా, తిలక్ ఒక పద్యం రచించారు, ఇది తిలక్ యొక్క దేశభక్తిని తెలియజేస్తుంది. మరాఠీ నుండి విస్తృతంగా అనువదించబడిన తిలక్ పద్యం చివరలో తన లోతైన భావాలను వ్యక్తపరిచాడు: "ఓ ప్రియ మిత్రమా! భూమిపై జీవించేటప్పుడు నేను ఏడవవచ్చు, కుంగిపోవచ్చు, కష్టపడి పనిచేయవచ్చు, కానీ నేను క్రైస్తవునిగా మారి నప్పటికీ నా స్వంత దేశం కోసం చనిపోతాను.

ఇలా చేయడం ద్వారా, నేను క్రీస్తు కృపను పొందుకుంటాను. లేకపోతే, నేను పేరు కోసం మాత్రమే క్రైస్తవుడిని." తిలక్ ఈవిధంగా నమ్మాడు, "ఒక క్రైస్తవుడు క్రీస్తులా ఉండాలి. మరియు ఒక భారతీయ క్రైస్తవుడు ప్రాచ్య క్రీస్తు వలె ఉండాలి."

## మరాఠీ క్రైస్తవ సాహిత్యం

19వ శతాబ్దం చివరలో మరియు 20వ శతాబ్దం ప్రారంభంలో, పశ్చిమ మహారాష్ట్ర, మరాఠ్వాడా మరియు ఉత్తర మహారాష్ట్ర నుండి వందలాది కుటుంబాలు క్రైస్తవ మతాన్ని స్వీకరించాయి. క్రైస్తవ మతాన్ని స్వీకరించిన తర్వాత కూడా ఉన్నత కులాల ప్రజలు వారిని అంటరానివారిగా పరిగణించడం కొనసాగించారు.

తిలక్ స్వరపరిచిన అభంగాలు లేదా మరాఠీ శ్లోకాలు తమ కొత్త మతాన్ని అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్న నూతన క్రైస్తవుల ఆధ్యాత్మిక అవసరాన్ని తీర్చాయి. తిలక్ వంటి సంస్కృత పండితుడు చేసిన ఆధ్యాత్మిక కూర్పు కూడా గొప్ప సాహిత్య విలువను కలిగి ఉంది. అందుకే, తిలక్ ప్రొటెస్టంట్ అయినప్పటికీ, అతని కీర్తనలు గత కొన్ని దశాబ్దాలుగా క్యాథలిక్ చర్చిలలో కూడా పాడబడుతున్నాయి.

తిలక్ 1912 నుండి 1919లో మరణించే వరకు 'జ్ఞానోదయ' అనే మరాఠీ పత్రికకు సంపాదకుడిగా పనిచేశారు. 1842లో అమెరికన్ మరాఠీ మిషన్ స్థాపించిన ఈ పత్రిక నేటికీ ప్రచురింపబడుతూనే ఉంది.

## పండిత రమాబాయితో కలిసి పరిచర్య

తిలక్‌ను ఒకసారి పండిత రమాబాయి తన గ్రామమైన పూణే సమీపంలోని కేద్‌గావ్‌లో ఉండమని మరియు బైబిల్‌ను మరాఠీలోకి అనువదించడంలో సహాయం చేయమని ఆహ్వానించింది. దాదాపు 1905లో, తిలక్ లక్ష్మీబాయి మరియు కుమారుడు దేవదత్తాతో కలిసి దాదాపు ఆరు నెలలు కేద్‌గావ్‌లో ఉన్నారు. ఆ సమయంలో రమాబాయి తన 108 భజనల సంకలనాన్ని 'భజన సంగ్రహా' పేరుతో తన ప్రింటింగ్ ప్రెస్‌లో ప్రచురించారు. ఆమె తర్వాత దాని రెండవ ప్రచురణను కూడా ముద్రించింది.

కేద్‌గావ్‌లోని పండిత రమాబాయి 'ముక్తి సదన్' లోని బాలికలకు భారతీయ శాస్త్రీయ సంగీత శైలిలో పాడే క్రైస్తవ కీర్తనలు నేర్పించాలని తిలక్ పట్టుబట్టారు. అతను అదే ప్రయోజనం కోసం 'భజన సంగ్రహా' నిర్మించాడు. తిలక్ సందర్శనకు ముందు పండిత రమాబాయి పాశ్చాత్య సంగీత శైలిలో కీర్తనలు పాడటం అక్కడి బాలికలకు నేర్పేది.

పండిత రమాబాయికి సంస్కృతంలో పూర్తి పరిజ్ఞానం ఉండేది. తిలక్ సంస్కృతం నేర్చుకున్నాడు కానీ భక్తి సమూహానికి చెందిన మరాఠీ సాధువుల సాహిత్యం ద్వారా అతను మరింత ప్రభావితమయ్యాడు. అందుకే సంత్ తుకారాం కట్టించిన వంతెనపై నడిచి క్రీస్తు పాదాల చెంతకు చేరుకున్నానని చెబుతుండేవాడు. తిలక్ మరియు పండిత రమాబాయి యొక్క భిన్నమైన దృక్పథంతో బైబిల్ అనువాదం చేయడం కష్టతరమయ్యింది. అందువల్ల, ఆరు నెలల్లోనే, తిలక్ తన కుటుంబంతో సహా కేద్‌గావ్ నుండి బయలుదేరాడు. తిలక్ కేద్‌గావ్‌ను విడిచిపెట్టినప్పటికీ పండిత రమాబాయితో అతని స్నేహం కొనసాగింది. తిలక్ తీవ్ర అనారోగ్యంతో ఉన్న అతని చివరి రోజుల్లో, పండిత రమాబాయి తన కుమార్తె మనోరమ ద్వారా అతనికి 100 రూపాయలు పంపింది.

తిలక్ యొక్క సంకల్పం అతని అపారమైన దేశభక్తి మరియు భారతీయ సంస్కృతి పట్ల ప్రేమకు నిదర్శనం. తన భౌతికకాయాన్ని పాశ్చాత్య సంప్రదాయం ప్రకారం ఖననం చేయకూడదని, భారతీయ సంప్రదాయం ప్రకారం జరిపించాలని, తన అంత్యక్రియల ఊరేగింపులో నలుపు రంగును నిషేధించాలని పట్టుబట్టారు. అతను ఇలా పలికాడు, "నా దగ్గరివారు మరియు ప్రియమైనవారు నా చితాభస్మాన్ని ఉంచే ప్రదేశంలో ఒక స్మారక చిహ్నాన్ని లేదా సమాధిని నిర్మించాలనుకుంటే, దానిపై ఈ క్రింది పంక్తులు చెక్కాలి: 'పుష్కల్ అజునీ ఉనా, ప్రభు మి, పుష్కల్ అజునీ ఉనా రే! ' (ఓ దేవా! నేను ఇంకా అసంపూర్ణంగా ఉన్నాను. దేవుడా! నేను ఇంకా అసంపూర్ణంగా ఉన్నాను!) నా పేరుకు 'రెవరెండ్' లేదా 'మిస్టర్' వంటివి జత చేయకూడదు.

పేరును ఆంగ్లంలో యన్.వి. తిలక్ అని కాకుండా నారాయణ్ వామన్ తిలక్ అని రాయాలి. నేను నా దేశాన్ని ప్రేమించినంతగా నా తల్లిదండ్రుల ను, భార్యను, పిల్లలను, స్నేహితులను లేదా నన్ను కూడా ప్రేమించలేదు.”

**ముగింపు**

తిలక్ ముంబైలోని జె.జె. హాస్పిటల్‌లో 9 మే, 1919న మరణించారు. అతని అంత్యక్రియలను వర్లీ శ్మశాన వాటికలో నిర్వహించారు. అతని చితాభస్మాన్ని అహ్మద్‌నగర్‌కు తీసుకువెళ్ళి ఖననం చేసారు. తిలక్‌కి ఇష్టమైన మరాఠీ పద్యమైన ‘పుష్కల్ అజుని ఉనా’ మరియు కవి మాధవ్ జూలియన్ రాసిన కవితా నివాళి అతని స్మారక చిహ్నం వద్ద ఉన్న పాలరాతి ఫలకంపై చెక్కబడి ఉన్నాయి.


మహారాష్ట్ర ప్రభుత్వం 2019లో ఆయన శత వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఏడాదిపాటు కార్యక్రమాలు నిర్వహించారు. కానీ ఆయన తన సున్నిత భావాలతో అందించిన తన కవితల ద్వారా జీవించే ఉన్నారు. పువ్వులు, పక్షులు మరియు ప్రకృతిపై అతని కవితలు అతనికి గౌరవప్రదమైన, ‘ఫూలా-ములంచె కవి’ (పువ్వులు మరియు పిల్లల కవి) అనే పేరును సంపాదించిపెట్టాయి. మహారాష్ట్రలోని మరాఠీ మీడియం పాఠశాలల విద్యార్థులు తిలక్ వ్యక్తిత్వం గురించి ఆయన సతీమణి లక్ష్మీబాయి తిలక్ ‘స్మృతిచిత్రే’ (జ్ఞాపకాలు) పేరుతో రచించబడిన ఆత్మకథ నుండి సంగ్రహించబడిన కొన్ని పాఠాల ద్వారా తెలుసుకుంటున్నారు.

నేటికీ, నారాయణ్ వామన్ తిలక్ మహారాష్ట్రలోని అత్యంత గొప్ప క్రైస్తవ రచయితలలో ఒకరిగా కీర్తించబడుచున్నారు. తిలక్ మరియు అతని భార్య లక్ష్మీబాయి వ్యక్తిత్వాలు అక్కడి ప్రజలను ఇంకనూ ఆకర్షిస్తూనే ఉన్నాయి. వారి జీవితాలు మరియు రచనల ఆధారంగా అనేక పుస్తకాలు వ్రాయబడ్డాయి. వారి జ్ఞాపకాలు క్రైస్తవ మరాఠీ సమాజంలో ఎన్నటెన్నటికీ సజీవంగా నిలిచే ఉంటాయి.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)

**- రూత్ వినయ్, ప్రగతినగర్, హైదరాబాద్**

✦✦✦✦✦✦✦✦




స్టడీ సెంటర్‌కు దేవుడు అనుగ్రహించిన ట్రాన్స్ఫార్మర్‌ను బట్టి స్తుతించండి. త్రీ ఫేస్ కనెక్షన్‌కు కరెంటు స్తంభాలు పాతుటకు గ్రామస్తుల నుండి ఎటువంటి ఆటంకము లేకుండునట్లు ప్రార్థించండి.

కథానిక



# పూదోట పరిమళాలు

పరీక్షలు అయిపోయాయి. ఏదో మొక్కుబడిగా అన్నట్లు ఓ రెండు వారాలు సెలవులిచ్చారు. ఇంటికి వెళ్ళాలనే కోరిక ఎక్కువ అవడంతో లాస్ట్ ఎగ్జామ్ అయిపోయిన పూటే సామాను సర్దుకున్న. అరె! ఈ పూట ఉండ్రా! రేపు వెళ్దాము అందరము అని రూమ్మేట్ చెప్తున్నా, ఎందుకో ఉండాలనిపించక సారీరా! వెళ్తాను అని చెప్పి బయలు దేరి పోయా. ఎగ్జామ్స్ అయిపోయిన సంతోషం కంటే నేను ఇమడలేని, సర్దుకోలేని కొన్ని విషయాలు మనసును కలత పెడుతున్నాయి.

* * * * * *

వేగంగా వెళ్తున్న బస్సులాగే నా ఆలోచనలూ వేగంగా సాగుతున్నాయి. ఎంత కష్టపడి చదువుతున్న ఎగ్జామ్స్‌లో అనుకున్నంతగా ప్రజెంట్ చేయలేక పోతున్నాను. రెగ్యులర్‌గా కాలేజీకి అటెండ్ అవుతూ ఉండడం మూలానా ఎప్పుడు తన అటెండెన్స్ బానే ఉంటుంది. కాని ఎక్కడో ఏదో కొరత, వెలితి. నా రూమ్మేట్స్ అప్పటి కప్పుడు చదివినా అన్నీ బాగా ప్రజెంట్ చేస్తారు. పర్సెంటేజ్ కూడా వారికి బాగా ఉంటుంది. మా రూంలో అప్పుడప్పుడూ బైబిల్ స్టడీస్ జరుగుతుంది. నా రూమ్మేట్స్ క్రిష్టియన్స్ కాకపోయినప్పటికీ ఎంతో పెద్ద మనసుతో జరుగుతున్న మీటింగ్‌కు ఎలాంటి అంతరాయం కల్గించరు. రూమ్‌ను పూర్తిగా నాకే వదిలేసి వెళ్తారు కూడా. చిన్న చిన్న విషయాల్లో వచ్చే మనస్పర్ధలు, మనసు కష్టాలు వాళ్ళు మరచిపోయి బాగా మాట్లాడుతారు, నాకే అన్నీ గుర్తొస్తాయి. అంత మంచిగా మాట్లాడలేను. నా పరిస్థితి చూసి సారీరా! అని వాళ్ళు చెప్పిన సందర్భాలు ఎన్నో... అయినా మామూలే. చిన్న చిన్న మనస్పర్ధలు వచ్చినప్పుడంతా మౌనంగానే ఉంటాను. నేను అలా ఉండడం వాళ్ళు భరించలేరు. ఇలా ఆలోచిస్తూ, కిటికీ లో నుండి వస్తున్న చల్లని గాలికి నిద్రపట్టేసింది. నిద్రలోకి జారుకున్నాను మెల్లగా.

* * * * * *

కొత్తిమీర పంటనుండి వచ్చే మధురమైన వాసనకు నాకు మెలుకువ వచ్చింది. మా ఊరికి దగ్గరలో ఉన్నాననే అర్థమయ్యింది. లేచి కుర్చున్నాను. పచ్చటి కొత్తిమీర పంట తెల్లటి పూతతో నేలంతా పరచుకుని చూడడానికి ఎంతో ఆహ్లాదంగా ఉంది. ఊరెల్లగానే... మా తోటకు వెళ్ళాలి అనుకున్న. బస్సు దిగి ఇంటి వైపు నడుస్తూ ఉంటే దారెంట ఎన్నో ఆత్మీయ పలకరింపులు... ఇంతలో బాబాయి బండి మీద వెళ్తూ... ఏంట్రా నాన్న ఇప్పుడేనా రావడం?

పరీక్షలు బాగా రాశావా? అంటూ పలకరించాడు బండిని ఆపి. వెంటనే 'పొలం' విషయం నాన్నతో, బాబాయికి జరిగిన చిన్న ఘర్షణ గుర్తొచ్చింది. సరిగ్గా మాట్లాడలేకపోయాను.

* * * * * *

అనుకున్నట్టుగానే నాన్నతో కలిసి తోటకెళ్ళాను. నేను నడుచుకుంటూ బావి కాడ ఉన్న మల్లెతోట వైపు నడిచాను. విరబూసిన పూలను, వాటి పరిమళాలను గుర్తుచేసుకుంటూ చూస్తే ఏముంది? ఏమిలేదక్కడ. ఆకులు కూడా లేకుండా బోసిపోయాయి. మొక్కలు వాటి రెమ్మలనన్నిటినీ కత్తిరించేశారు. బావురుమని ఏడుస్తున్నట్లున్నాయవి. ఈ విషయం అడిగి తెలుసుకుందామని చూస్తే నాన్న చాలా దూరంగా ఎవరితోనో మాట్లాడుతున్నాడు. తోటకు కాపాలాగా ఉన్న రాజయ్య తాత, అంజమ్మవ్వ ఉన్న గుడిసె దగ్గరికి నడుస్తూ ఉంటే రాజయ్య తాత మొక్కలను, వాటి రెమ్మలను కట్ చేస్తూ కనిపించాడు. అంజమ్మవ్వ ఒక మొక్క దగ్గర నిలచి ఆకులన్ని తీసేస్తూ కన్పించంది. ఎందుకలా చేస్తున్నారో తెలుసుకోవాలని అటువైపు వెళ్ళా ఆత్రంగా. నన్ను చూడగానే సంతోషంగా నవ్వుతూ, "బాగుండావా నాయనా! ఎప్పుడొచ్చావయ్యా" అంటూ పలకరించాడు తాత. ఈ మాటలకు అంజమ్మవ్వ తలెత్తి, ''ఓరిఓరిఓరి! ఎప్పుడొచ్చావయ్యా, బాగుండావా" అంది ఆప్యాయంగా. ఇంతుండే వాడు ఎంతోడయ్యాడో అంది ఆశ్చర్యంగా. బాగున్నాను అని నవ్వుతూ చెప్పి, "అసలు ఈ తోట ఎందుకు ఇలా ఉంది? ఎందుకు ఇలా కట్ చేస్తున్నారు" మంచిగా పువ్వులు పూయనీయకుండా ఇదేంటవ్వా? నాకు అర్థం కాలేదు అన్నా. అవ్వ నా మాటలకు పకపక నవ్వుతూ, ఇలా పువ్వులు లేకుండా, ఫలాలు లేకుండా పెరుగుతున్న మొక్కలకు తగిన కాలములో, ఇలా అవసరము లేని ఆకులు, రెమ్మలు, కొమ్మలు తీసేస్తే దాని కాలములో అవి పువ్వులు పూస్తాయి, కాయలు కాస్తాయి. ఆలా చేయకపోతే ఆశించిన పంట చేతికి రాదు కదానాయనా అని ఓపిగ్గా వినరించింది.

"తీగ మరెక్కువగా ఫలించాలంటే దానిలోని పనికి రాని తీగలను తీసెయ్యాలనీ ఆ రోజు బైబిల్ స్టడీలో విన్న సందర్భం గుర్తొచ్చింది."

మనిషైనా, చెట్టయినా, మొక్కయినా అంతే. సరిగ్గా ఫలించాలంటే కొన్ని కత్తిరించబడాలి. చిన్న చిన్న విషయాలను బూతద్దంలో చూస్తూ, ఏవైతే నాకు మనశ్శాంతి, ఏకాగ్రత, సంతోషం లేకుండా చేస్తున్నాయో వాటిని జీవితంలో ఉండనిస్తూ క్షమించలేక పోతున్నాను, ఫలించలేకపోతున్నాను.

ఫలించే తీగ మరింతగా ఫలించడానికి ఆయన పనికి రాని తీగలను తీసి పారవేస్తూన్నాడు. మీరు బహుగా ఫలిస్తే నా శిష్యులు అవుతారు. నా తండ్రి మహిమ పర్చబడతాడు.



తీగ మరెక్కువగా ఫలించాలంటే దానిలోని పనికి రాని తీగలను తీసెయ్యాలనీ ఆ రోజు బైబిల్ స్టడీలో విన్న సందర్భం గుర్తొచ్చింది.

విన్న విషయాలు, కళ్ళెదుట కనబడుతున్న పరిస్థితులు, నా హృదయంలో గూడు కట్టుకొని మౌనంగా రాజ్యమేలుతున్న పనికి రాని తీగలాంటి పరిస్థితులు... అన్నిటినీ ఆలోచిస్తూ ఆక్కడికి దూరంగా ఉన్న ఒక చెట్టు క్రింద కూర్చొని ఆలోచిస్తూ ఉన్న.

దేవా! నేను ఫలించడానికి అడ్డుగా ఉన్న పనికి రాని తీగెలను తీసివెయ్యి. ఎదుటి వారిని తర్వగా క్షమించే గుణం ఇవ్వు. అనవసరమైనవి, నన్ను ఫలింప నీయకుండా చేసేవాటిని తొలిగించు తండ్రీ. నీకు కలిగిన మనసు నాకు దయచేయమని మౌనంగా ప్రార్థిస్తూ వుంటే... నాన్న రవీ! పద ఇంటికి వెళ్దాం అంటూ కేకేశాడు. కత్తిరించిన మొక్కల నుండి వచ్చిన పూల పరిమళాలు మనసుకు హాయిని ఇచ్చాయి. వెళ్తూ ఓ సారి కత్తిరిస్తున్న మల్లె మొక్కల వైపు చూసా. చూస్తే ఏముందక్కడ? ఏమి లేకపోయినా అవన్నీ గుత్తులు గుత్తులుగా పూలు పూసి, పరిమళాలు వెదజల్లుతున్నట్లుగా కనిపించి మనసుకు ఎంతో హాయిగా అనిపించింది

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్



ప్రత్యేకం

# పర్సనల్ ఇవాంజలిజం

శతాబ్దాలుగా సౌవార్తీకరణకు, ప్రేషిత సేవకు పునాది అయిన 'సువార్తను ప్రకటించుడి' అనే గొప్ప ఆజ్ఞను తనను వెంబడిస్తున్న శిష్యులకు ఇచ్చి యేసుక్రీస్తు ఆరోహణ మయ్యాడు (మార్కు 16:15). ఈ ఆజ్ఞ ఇతరులతో సువార్తను వంచుకోవడంలో మన కర్తవ్యమును తెలియజేస్తుంది.

గొప్ప ఆజ్ఞను నెరవేర్చడంలో వ్యక్తిగత సువార్త ద్వారా సువార్తను పంచుకోవడమనేది ఒక కీలకమైన అంశం. ఇది విశ్వాసులు కాని వారితో సంబంధాలను ఏర్పరచు కోవడం, మన వ్యక్తిగత సాక్ష్యాలను పంచుకోవడం మరియు యేసుక్రీస్తు రక్షణ సందేశాన్ని వివరించడానికి దోహదపడుతుంది. వ్యక్తిగత సువార్త ద్వారా, మన చుట్టూ ఉన్నవారి జీవితాలను ప్రభావితం చేయవచ్చు మరియు క్రీస్తు ప్రేమను ఇంతకు ముందు వినని వారికి వ్యాప్తి చేయవచ్చు. వ్యక్తిగత సువార్త ద్వారా గొప్ప ఆజ్ఞలో పాల్గొనడం ఒక బాధ్యత మాత్రమే కాదు, ఒక ప్రత్యేకత కూడా.

యేసు క్రీస్తు చెప్పిన ధనవంతుడు, పేద లాజరు ఉపమానంలో, ధనవంతుని వేదన, ఆవేదనను చూడవచ్చు. తనతోటే ఇంటిలో ఉన్న అన్నదమ్ములు, వారి మరణం తరువాత తనలాంటి పరిస్థితి వారికి కలుగకూడదని, తనున్న చోటికి వారు రాకూడదని కోరుకుంటాడు. నిజమే, ఈలోకంలో ఉన్నప్పుడే ఎవరినైన తప్పు మార్గము నుండి మళ్ళించి నిత్య మరణానికి పోకుండా చేయవచ్చు.

యాకోబు 5:20 ఈ పని యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తుచేస్తుంది. అదేమనగా, 'పాపిని వాని తప్పు మార్గము నుండి మళ్ళించువాడు మరణము నుండి ఒక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయును'. వ్యక్తిగత సువార్త చేయడం చాలా కష్టమైన పని అయినప్పటికీ అసాధ్యమేమి కాదు. కాబట్టి, ఇతరులతో మన విశ్వాసాన్ని సమర్థవంతంగా పంచుకునేటప్పుడు ఈ విషయాలను గమనించాలి.

* మన తోటి విద్యార్థులను, గ్రాడ్యుయేట్స్‌కు వ్యక్తిగత సువార్త ద్వారా సువార్తను చెప్పి, రక్షణలోనికి తీసుకొనివచ్చి, నమ్మకంగా ఈ లోకంలో ఆయన శిష్యులుగా జీవించి, పరలోకంలో లాజరులా ప్రవేశించేటట్లు

మనము గురిపెట్టుకొని ముందుకు సాగాలి అనేది ఇక్కడ మనకు కనిపిస్తుంది.

* ఒకవేళ మనము మన తోటి విద్యార్థులకు, మనతో పనిచేసే వారికి సువార్తను చెప్పకపోతే, మనము వారిని పరలోకములో కలువలేము. కాని వారిని ధనవంతుడు ఉన్న ప్రదేశము (నరకము) లో చూస్తాం. నరకమనేది భయంకరమైనది, అగ్ని ఆరదు, పురుగు చావదు. ఈ ఆధునిక ప్రపంచంలో వున్న వారికి సువార్తను చెప్పవలసిన బాధ్యత మనదే. సువార్త ప్రకటిస్తే వారిని పరలోకంలో కలుసుకోగలము లేదంటే నరకంలోనే చూస్తాం.



* ధనవంతుడు అబ్రహామును బ్రతిమాలడం గమనిస్తే, తన పరిస్థితి తనకు అర్థమైంది. కాబట్టే తన సహోదరులు, తను ఉన్న ప్రదేశంలోకి రాకుండా పేద లాజరు ఉన్న ప్రదేశానికి (పరలోకంలోకి) వెళ్ళాలి అని బ్రతిమిలాడాడు.
* యేసుప్రభువు వారిని గమనించితే మనుష్యులను ఎక్కువగా వ్యక్తిగతంగా దర్శించి వారిలో మార్పు కోసం ప్రయత్నించేవారు. ఉదా: జక్కయ్యను మార్చడం (లూకా 19:1-10). దయ్యం పట్టిన వాడిని మార్చడం (మార్కు 5:1-20).

### వ్యక్తిగత సువార్త చెప్పే వ్యక్తికి ఉండే లక్షణాలు

* రక్షణ నిశ్చయత కలిగి, రక్షణ ఆనందం పొందుతుంటారు.
* అంతరంగములోను, బాహ్య ప్రపంచంలోను క్రీస్తుకు స్వాధీనపరచిన జీవితము కలిగి వుంటారు. యేసును వెంబడిస్తుంటారు (యోహాను 12:26)
* ప్రార్థించే వ్యక్తిగా వుంటారు. వ్యక్తిగత సువార్త చెప్పేవారు ఎక్కువ సమయం ప్రార్థించి, దేవుని శక్తిని, నడిపింపును కలిగి, సువార్తను అనేకమందిని మార్చాలి అనే తొందర కలిగిన వారుగా ఉంటారు.
* దేవుని వాక్యమును బాగా చదివి, నేర్చుకోవాలి, పరిశుద్ధాత్మ నింపుదల కలిగి వుండాలని అనేక పుస్తకాలను చదువుతుంటారు. తద్వారా జ్ఞానసంపద కలిగి వ్యక్తిగత సువార్తలో ఎదురైన ప్రశ్నలకు సమాధానం చెప్పగలమనే దృక్పథం, ధైర్యం కలిగి వుంటారు (ఎఫెసీ 5:18).
* ఇతర దేవుని బిడ్డలతో సహవాసము కలిగి, దేవునిలో ఆత్మీయంగా ఎదుగుతూ, సహవాస బలంను పొందుతూ, సహవాసములో నేర్చుకొన్న విషయాలను బట్టి దేవుని సువార్తను చెప్పవచ్చు అనే నమ్మకం కలిగి వుంటారు.
* నశించిపోతున్న విద్యార్థులను గురించి ఎప్పుడు ఆలోచిస్తూ వారిని గురించిన భారం కలిగి, వారిని రక్షణలోకి నడిపించాలనే ఆలోచన ఎప్పుడూ వారిలో మెదులుతూ వుంటుంది. ఉదా: డేవిడ్ లివింగ్స్టన్
* వ్యక్తిగత సువార్త చెప్పే వారిని ఎప్పుడు కలిసిన, వారిని రక్షణలోనికి తీసుకొనిరావాలి. వారికి సువార్త చెప్పాలి, వారిని దేవుని దగ్గరకు తీసుకొనిరావాలి, ఎలా వారికి సువార్త చెప్పి దేవునిలోనికి తీసుకొనిరావాలి, ఎప్పుడు వారితో దేవుని గురించి చెప్పే అవకాశం వస్తుందా అనే ఆలోచన ఎప్పుడు వారికి మెదులుతూ వుంటుంది.

### వ్యక్తిగత సువార్త చేసేటప్పుడు పాటించవలసినవి

1. అవకాశం కోసం ప్రార్థిస్తూ, వెదుకుచూ, అనుకూల సందర్భం కోసం వేచి ఉండాలి.
2. మర్యాదగా ప్రవర్తిస్తూ, అధికంగా మాట్లాడకుండా, ఎదుటి వ్యక్తులకు మాట్లాడుటకు ఎక్కువ అవకాశం ఇచ్చి వారిని అర్థం చేసుకొనుటకు ప్రయత్నించాలి.
3. గుంపులో ఉన్నప్పుడు కాకుండా ఒంటరిగా వున్నప్పుడు మాత్రమే వారితో దేవుని గురించి సంబోధించాలి. ఇతరులతో వున్నప్పుడు, వారితో మాట్లాడితే సాకులు చెప్పి తప్పించుకోవచ్చు, ఒంటరిగా వుంటే వారు హృదయం విప్పి మాట్లాడటానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది.
4. వారికి మన మీద నమ్మకం కలిగేటట్లు మన

ప్రవర్తన ఉండాలి. మనకు విషయాలు చెబితే మనము ఎవ్వరితో చెప్పము అనే నమ్మకం మనము కలుగజేయాలి (యాకోబు 5:20)

5. వాదోపవాదనలు వారితో చేయకూడదు. సాతానుడు వాటిని అనుకూలంగా వాడు కుంటాడు.
6. క్రీస్తును మనస్ఫూర్తిగా అంగీకరించేలా నడిపిస్తూ బైబిల్ గురించి, క్రీస్తును గురించి వివరంగా చెప్పి అంగీకరించేలా చేయాలి.
7. వ్యక్తిగత సువార్తను పంచుకునేవారితో కలిసి ప్రయాణం చేయాల్సి వస్తే, వారి కోసం దూర ప్రాంతానికి వెళ్ళాల్సి వస్తే, త్యాగపూరితంగా సిద్ధంగా వుండాలి.
8. గార్ల్స్ గార్ల్స్‌తో, బాయ్స్ బాయ్స్‌తో మాత్రమే పర్సనల్ ఇవాంజలిజం చేయాలి. పర్సనల్ ఇవాంజలిజం చేసేటప్పుడు దేవుని గూర్చిన జ్ఞానంతో పాటు, వివేచన అవసరం. ఆధునిక ప్రపంచంలో జీవిస్తున్న విద్యార్థులను చేరుకోవాలంటే మన వేష, భాషలను సహితము వృద్ధి చేసుకోవాలి.

మనము పొందిన రక్షణానందం, పరలోక సంబంధమైన మంచి మార్గం గురించి వివరంగా చెప్పి వారిని దేవుని దగ్గరకు తీసుకువచ్చే అవకాశం దేవుడు మనకిచ్చాడు. పరలోకంలో వున్న దేవదూతలకు కూడా లేని ఈ భాగ్యము మనకిచ్చాడు. మనము వ్యక్తిగతంగా సువార్తను ప్రకటిస్తుంటే పరలోకములో ఎంతో సంతోషం కలుగుతుంది. గొప్ప గొప్ప దైవజనులు గురించి విన్నప్పుడు పర్సనల్ ఇవాంజలిజం ద్వారానే ఎక్కువమందిని స్థిరపరచినట్లుగా, దేవునిలోనికి నడిపించినట్లుగా మనము చూడగలము. మన తోటి విద్యార్థులను సహితము మనతోపాటు పరలోకములో వారసులముగా చేసే ఈ గొప్ప పని మనకు ఇవ్వబడింది. 'మాస్ ఇవాంజలిజం' ద్వారా వేల మందికి సువార్తను మనము చెప్పలేకపోయిన ఒక వ్యక్తికి సువార్తను ప్రకటిస్తే అతను అనేకమందికి సువార్తను ప్రకటించవచ్చు.

### ముగింపు

మత్తయి 6:33లో 'ఆయన రాజ్యమును నీతిని వెదుకుడి...' అని చెప్పబడిన రీతిగా రాజ్య సువార్తను ప్రకటించే పనిలో శ్రమపడుతూ మనకివ్వబడిన పరిచర్యను సంపూర్ణంగా జరిగించడానికి ప్రయత్నం చేస్తూ ముందుకు సాగుదాము (2 తిమోతి 4:2-5).

దేవుడు యుఇయస్ఐకు ఇచ్చిన దర్శనము (మార్పు చెందిన విద్యార్థులు ప్రభువైన యేసుక్రీస్తు శిష్యులుగా కళాశాల ప్రాంగణాలను, దేశాన్ని ప్రభావితం చేయడం) ను కలిగి అనేకమంది విద్యార్థులకు వ్యక్తిగతంగా యేసును పరిచయం చేస్తూ నశించిపోతున్న విద్యార్థులను అగ్నిలో నుండి లాగినట్లు వారిని రక్షణలోకి తీసుకొచ్చుటకు ప్రయాసపడుచూ నా పరుగును తుదముట్టించితిని అని పౌలు చెప్పినట్లుగా, క్రీస్తు యేసునకు కలిగిన మంచి మనసు కలిగి ముందుకు సాగుదము (ఫిలిప్పీ 2:5).

ఫలితంగా, భళా! మంచి దాసుడా అని యేసు క్రీస్తు మెప్పును పొందుదాం. ఆమెన్!

**- యస్. శ్రీనివాస రావు, హైదరాబాద్**

\+ + + + + + + + +





# కలలు కనుమరుగైపోయే...

2002 సంవత్సరంలో రమేష్‌కు ఇంజనీరింగ్ పూర్తయింది. స్నేహితులందరూ మంచి మంచి ప్లేస్మెంట్లో జాయిన్ అయ్యారు. కానీ రమేష్‌కు మాత్రం చాలా సబ్జెక్ట్స్ మిగిలి పోవడం వల్ల డిగ్రీ సంపాదించుకోలేకపోయాడు. ఫెల్యూర్‌కు కారణం ఆలోచిస్తూ కూర్చున్నాడు. చాలా బాధలో దు:ఖంలో మునిగి ఉన్నాడు. నాలుగు సంవత్సరాలు ఎంతో డబ్బు ఖర్చుపెట్టి ఇప్పుడు ఫెయిల్ అయ్యానని మదన పడుతున్నాడు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తే, నేను వారిని ఎంతో మోసం చేశానని కుమిలిపోతున్నాడు. నాలుగు సంవత్సరాలలో ఎంతో సమయాన్ని వృధా చేశానని వేదన చెందుతున్నాడు.

ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో ఏ ఆలోచనలతో ఉన్నాడో వాటన్నిటిని ఇప్పుడు నెమరు వేసుకుంటున్నాడు. రమేష్ పదవ తరగతిలో, ఇంటర్మీడియట్‌లో మంచి మార్కులు సంపాదించాడు. కష్టానికి ఫలితంగా మంచి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశం లభించింది. ఉన్నత ఆశయాలతో, ఏదో సాధించాలన్న తపనతో, ఎన్నో కలలతో ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశించాడు. అలానే ఇంజనీరింగ్‌లో కూడా కష్టపడి మంచి మార్కులు సంపాదించి మంచి సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరాలని కలలు కన్నాడు. ఇంటర్మీడియట్‌లో ఇయు పరిచర్యలో ఎక్కువగా పరిచర్య చేసి ఎంతోమంది విద్యార్థులకు మాదిరిగా ఉన్నాడు.

అదే మాదిరి ఇంజనీరింగ్‌లో కూడా కొనసాగిద్దాం అనుకున్నాడు. కొత్త స్నేహితుల పరిచయాలతో జీవితము చక్కగా కొనసాగుతుంది. కొత్త పరిచయాలే కొత్త అలవాట్లకు నాంది పలికింది. రోజులు గడిచే కొలది కొత్త అలవాట్లలో మరి ఎక్కువగా మునిగిపోయాడు. ఆ అలవాట్లే దేవునికి దూరం చేసి చదువులో వెనకడుగు వేసేటట్లు చేశాయి. మొదట్లో పాపపు అలవాట్లు చాలా సంతోషం అనిపించేవి. ఆ సంతోషం కోసం మరికొన్ని పాపపు అలవాట్లకు గురి అయ్యే వాడు. వెనక్కి తిరిగి చూస్తే నాలంగు సంవత్సరాలు గడిచిపోయాయి. ఇప్పుడు చేతకానివాడిగా, అపజయాలతో, అవమానాల మధ్యలో, భవిష్యత్తు ఏంటో, ఏమి చేయాలో తోచని నిస్సహాయ స్థితిలో ఉన్నాడు.

* * * * * *

పాపం కలలను విరిచేసింది. ఉన్నత స్థానంలో ఉండాల్సిన వ్యక్తిని అధ:పాతాళానికి తొక్కేసింది. మంచి ఉద్యోగంలో ఉండాల్సిన వ్యక్తిని దేనికి అర్హత

లేకుండా చేసింది. భవిష్యత్తంతా ఎండమావులుగా మారిపోయే ...

ఇలాంటి రమేష్‌లు ఎందరో... ఎన్నో కలలతో డిగ్రీలో ప్రవేశించి, ఎన్నో పాపపు అలవాట్లకు గురవుతున్నారు. ఆ అలవాట్లే వారి ఆత్మీయ, భవిష్యత్తు కలలను చిన్నా భిన్నం చేసి, ఉపయోగం లేని జీవితాలుగా మిగిల్చుతున్నాయి.

## 1. కలలను పాడు చేసే ఆధునిక పాపాలు

* మొబైల్‌ను అధికంగా వాడడం
* ఆన్‌లైన్ గేమ్స్
* మొబైల్ చాటింగ్
* యూట్యూబ్‌లో వ్యర్థమైన డిబేట్స్ చూడడం
* పోర్న్ వీడియోస్

'ఈ లోకమునైనను లోకములో ఉన్నవాటినైనను ప్రేమింపకుడి. ఎవడైనను లోకమును ప్రేమించినయెడల తండ్రి ప్రేమ వానిలో నుండదు. లోకములో ఉన్నదంతయు, అనగా శరీరాశయు నేత్రాశయు జీవపుడంబమును తండ్రివలన పుట్టినవి కావు అవి లోకసంబంధమైనవే' (1 యోహాను 2:15,16).

ఈ వాక్యమును గుర్తుంచుకుంటే, ఏవి మనలను దేవుని నుండి వేరు చేస్తాయో అర్థమవుతుంది.

## 2. కలలను సాధించకపోవడానికి కారణాలు



* జీవితంలో పాపానికి ఎక్కువగా చోటివ్వడం
* జీవితం యొక్క ఉద్దేశాన్ని తెలుసుకోకపోవడం
* నిర్లక్ష్యం
* బద్ధకం
* నిబద్ధత లేకపోవడం
* క్రమశిక్షణ లేకపోవడం

అపవాది మొదట నుండి పాపము చేయుచున్నాడు గనుక పాపము చేయువాడు అపవాది సంబంధి. అపవాది యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను. (1 యోహాను 3:8)

## 3. కలలను సాధించడానికి పరిష్కారం

* అనుదిన మౌన ధ్యానం
* అనుదిన ప్రార్థన జీవితం
* కళాశాలలో విశ్వాసులతో సహవాసం
* కళాశాలలో, ఇంట్లో సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం.
* పాపం విషయంలో నిర్దిష్టమైన అవగాహన కలిగి పర్యవసానమును ఆలోచించడం
* కలలను సాధించాలన్న తపన. అందుకు తగిన ప్రణాళికను వేసుకోవడం
* ఆ కలలను చేరడానికి శ్రమపడడం
* అనుకున్న పనులను సమర్థవంతంగా పూర్తి చేయడం.

"దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి" (ఎఫెసీ 5:15-16).

## 4. దైవిక ఉద్దేశాలను కలిగియుండడం

1. పరిశుద్ధలగుటకే దేవుడు మనలను పిలిచెను కానీ అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు కాబట్టి మనము కళాశాలలో మరియు మొబైల్ వాడుతున్నప్పుడు పరిశుద్ధంగా ఉండటానికి ప్రయత్నం చేయాలి.
2. ఆత్మీయ విషయాలలో స్థిర మనసును కలిగి, పాపాన్ని విడిచి, లోకంలో పడిపోకుండా కాచుకొని ఉండటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలి.
3. ఒక రోజున క్రీస్తు ఎదుట సంపూర్ణ పరచబడి నిలబడాలనే మనసు కలిగి జీవించడం.

## ముగింపు

జీవితం చాలా విలువైనది. దేవుడు ఒక ఉద్దేశంతో మనల్ని ఈ లోకంలో బ్రతికిస్తున్నాడు. ఈ జీవితంలో విద్యార్థులుగా ఉండటం గొప్ప ధన్యత. విద్యార్థులుగా ఉంటూ స్నేహితుల ను ప్రభావితం చేసే విశ్వాస వీరులుగా ఉండాలని, పాపానికి ఎక్కడా చోటు ఇవ్వకుండా, మనకు దేవుడిచ్చిన కలలను సాకారం చేసుకుందాం.

– డి ఆర్ కె మహేష్, హైదరాబాద్

# ప్రేమ హృదయం

అగాధ స్థలంలో రహస్యంగా
పాప స్వభావంతో
పురుడు పోసుకున్న జీవిని
పాపాన్ని శ్వాసించి
శత్రువుగా మారాను

సమీపించని
తేజస్సులో నివసించే
పవిత్రుని
సంబంధాన్ని కోల్పోయాను
సాతాను బందీనయ్యాను



మహిమను కాదని
తండ్రి రొమ్మును విడిచాడు
పరము నుండి దిగి వచ్చాడు
శరీరాన్ని ధరించాడు
సేవకుడై, రిక్తునిలా మారాడు

పాపము తెలియనివాడు
పాపిలా... నా శిక్షను భరించాడు
ఆశీర్వదించేవాడు
శాపగ్రస్తునిలా మారాడు
ధనవంతుడు పేదవానిలా...
నా కోసమే కదా...!

ఆ ప్రేమ హృదయాన్ని
ద్వేషించినా...
దగ్గరికి వస్తుంది
విసుక్కున్నా... వినిపించుకోదు
శత్రువును స్నేహిస్తుంది
పాపాలను కడుగుతుంది
నిరుపయోగిని
ప్రయోజకునిలా మారుస్తుంది
ఎందుకో!
నాపై ఈ ప్రేమ...

**– పల్లె శాంతిరాజు, పెద్దపల్లి**

## CRPF: సీఆర్పీఎఫ్ 212 సబ్ ఇన్స్పెక్టర్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ పోస్టులు

డైరెక్టరేట్ జనరల్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్... గ్రూప్ బి, సి (నాన్ మినిస్టీరియల్, నాన్ గెజిటెడ్, కంబాటైజ్డ్ సిగ్నల్ స్టాఫ్) కేటగిరీలో ఎస్సై, ఏఎస్సై ఉద్యోగాల నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్ను విడుదల చేసింది. అర్హులైన అభ్యర్థులు మే 1 నుంచి 21 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

**వివరాలు:**

1. సబ్-ఇన్ స్పెక్టర్(ఆర్వో) 19 పోస్టులు
2. సబ్-ఇన్స్పెక్టర్ (క్రిప్టో) : 7 పోస్టులు
3. సబ్-ఇన్స్పెక్టర్ (టెక్నికల్): 5 పోస్టులు
4. సబ్-ఇన్స్పెక్టర్ (సివిల్) (మేల్): 20 పోస్టులు
5. అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ (టెక్నికల్): 146 పోస్టులు
6. అసిస్టెంట్ సబ్-ఇన్స్పెక్టర్ (డ్రాఫ్ట్స్ మ్యాన్): 15 పోస్టులు

**మొత్తం పోస్టుల సంఖ్య:** 212.

**అర్హత:** సంబంధిత విభాగంలో డిగ్రీ, బీఈ, బీటెక్, డిప్లొమా ఉత్తీర్ణతతో పాటు నిర్దిష్ట శారీరక, వైద్య ప్రమాణాలు కలిగి ఉండాలి.

**వయోపరిమితి:** 21.5.2023 నాటికి ఎస్సై పోస్టులకు 30 ఏళ్లలోపు ఏఎస్సై పోస్టులకు 18-25 ఏళ్లలోపు ఉండాలి.

**జీత భత్యాలు:** నెలకు ఎస్సై పోస్టులు రూ.35,400 - రూ.1,12,400; ఏఎస్సై పోస్టులకు రూ.29,200 - రూ..92,300.

**దరఖాస్తు రుసుము:** ఎస్సై పోస్టులకు రూ.200, ఏఎస్సై పోస్టులకు రూ.100 (ఎస్సీ/ ఎస్టీ, మాజీ సైనికులు, మహిళా అభ్యర్థులకు మినహాయింపు ఉంటుంది).


**ఎంపిక ప్రక్రియ:** రాత పరీక్ష, ఫిజికల్ స్టాండర్డ్స్ టెస్ట్/ ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.

**తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** అనంతపురం, చిత్తూరు, గుంటూరు, కర్నూలు, నెల్లూరు, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నిజామాబాద్, వరంగల్.

**ముఖ్యమైన తేదీలు...**

ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభం: 01/05/2023.
ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: 21/05/2023.

# మే '23 పజిల్ - మీకా గ్రంథము (5 - 7 అధ్యాయాలు)



## అడ్డం

1. జనులు యెహోవా యొక్క వేటిని గ్రహించునట్లు జరిగిన వాటిని మనసునకు తెచ్చుకొనుడి అని మీకా చెప్పున్నాడు.
4. వేటిని బట్టి 'నీవు బాగుపడకుండ నిన్ను పాడుచేసి మొత్తుదును' అని పట్టణమును గూర్చి యెహోవా ప్రకటన చేయుచున్నాడు? (కుడినుండి)
6. ఆయన ఏమి చూపుట యందు సంతోషించువాడు?
8. నీ గోడలు మరల కట్టించు దినము వచ్చుచున్నది, అప్పుడు నీ సరిహద్దు -----
11. నీ దేశమందున్న పట్టణములను నాశనము చేతును, నీ ----- పడగొట్టుదును.
13. ----- ను తప్పు రాళ్ళ గల సంచియు ఉంచుకొని నేను పవిత్రుడను అగుదునా?
15. అన్యాయము చేయువారి ఇండ్లలో ఏమి చేయబడిన హేయమైన కొల ఉన్నది? (కుడినుండి)
16. ఏమి కలిగి దేవుని యెదుట ప్రవర్తించవలెనని యెహోవా అడుగుచున్నాడు?
18. నా అతిక్రమమునకై నా జ్యేష్ఠ పుత్రుని నేనిత్తునా? నా పాపపరిహారమునకై నా ---- ను నేనిత్తునా? (కుడినుండి)
19. యెహోవా కొరకు నేను ఎదురు చూచెదను, ----- యగు నా దేవుని కొరకు నేను కనిపెట్టియుందును.
21. ఐగుప్తు దేశములో నుండి ఇశ్రాయేలీయులను విమోచించినప్పుడు వారిని నడిపించుటకై మోషే, మిర్యాములతో పాటు ఎవరిని పంపించెను?
23. యూదా వారి కుటుంబములలో స్వల్ప గ్రామమైనను ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు దానిలో నుండి వచ్చునని చెప్పబడిన గ్రామమేది?
25. యెహోవా సెలవిచ్చు మాట ఆలకించుడి నీవు వచ్చి ----- లను సాక్ష్యము పెట్టి వ్యాజ్యె మాడుము.
27. వారిలో ----- ముండ్ల చెట్టు వంటివారు. (కుడినుండి)
29. ఆయన నా పక్షమున వ్యాజ్యెమాడి నా పక్షమున ----- తీర్చు వరకు నేను ఆయన కోపాగ్నిని సహింతును.
30. పూర్వ కాలమున నీవు మా పితరులైన అబ్రాహాము యాకోబులకు ప్రమాణము చేసిన ----- కనికరమును నీవు అనుగ్రహింతువు.

## నిలువు

1. ఆయన నన్ను వెలుగులోనికి రప్పించును, ఆయన ----- నేను చూచెదను.
2. ఎవరి ఇంటివారు వారికే ఏమి అగుదురు? (క్రింద నుండి)
3. నీ కౌగిటిలో పండుకొని యున్న దాని యెదుట నీ ----- ద్వారమునకు కాపుపెట్టుము.
5. అయితే దేశ నివాసులు చేసిన క్రియలను బట్టి దేశము -----
7. పట్టణస్థులు అబద్ధమాడుదురు, వారి నోటిలోని నాలుక ----- మాటలాడును.
9. పురాతన కాలము మొదలుకొని ----- ఆయన ప్రత్యక్షమగుచుండెను.
10. అధిపతులు ఏమి కోరుదురు?
12. యాకోబు సంతతిలో ----- వారు యెహోవా కురిపించు మంచువలె ఆయా జనముల మధ్యనుందురు (క్రింది నుండి)
14. నీవు ----- చేసినను నీకు తృప్తి కానేరదు, నీవెప్పుడు పస్తుగానే యుందువు (క్రింది నుండి).
17. నీ కాపరుల దినము, నీవు ----- దినము వచ్చుచున్నది.
20. నీ చేతిపనికి నీవు మ్రొక్క కుండునట్లు చెక్కిన విగ్రహములను ----- ను నీ మధ్యఉండకుండ నాశనము చేతును.
22. ఎవరు లంచము పుచ్చుకొందురు? (క్రింది నుండి)
24. అష్షూరు వారి నెదిరించుటకు ఎంతమంది ప్రధానులను నియమింతురు?
26. ఆయన దోషములను అణిచివేసి పాపములన్నిటిని దేని అగాధములలో పడవేయును? (క్రింది నుండి)
28. ----- లాగున వారు మన్ను నాకుదురు.

- సునీత రవిబాబు,
గ్రాడ్యుయేట్, మహబూబ్‌నగర్

# ప్రార్థనాంశాలు

## మే 2023

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి - రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.డి. సాయి, అకౌంటెంట్ : సహో.కె. శ్రీను, కేర్ టేకర్: సహో.సంజీవులు

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్ : సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్ :
హైదరాబాద్ - సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి - సహో. జి. జోషి
స్టాఫ్ :
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
స్టాఫ్ కో-ఆర్డినేటర్స్ :
విద్యానగర్-సహో.బి.బాలాజీ & సహోదరి శ్రీలత
సూరారం- సహో.కె.రాజమణి
స్టాఫ్ : రంగారెడ్డి- సహో.సి.హెచ్. ప్రభాకర్
వికారాబాద్ - సహో.బి.రామకృష్ణ

**బిహెచ్ఇఎల్:** అందరికీ దేవుని కాపుదల, జరిగిన ఇవాల్యూయేషన్ ప్రేయర్ కాన్ఫరెన్స్, చైయిన్ ప్రేయర్స్ చేస్తున్న టీమ్స్, ప్రేయర్ వాక్స్‌ను బట్టి స్తుతించండి.

పరిచర్యలో దేవుని జ్ఞానం, నడిపింపు, నూతనంగా చేర్చబడిన విద్యార్థులకు ఫాలోఅప్, బిబియస్, ఇబియస్, యంపిసిలు రెగ్యులర్‌గా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ జాబ్ సెటిల్మెంట్, వివాహాలు, అందరికి మంచి ఆరోగ్యం, గ్రాడ్యుయేట్స్ బైబిల్ స్టడీస్, డాక్ట్రిన్స్, డివోషన్స్, ప్రాక్టికల్ టాక్స్ చక్కగా తీసుకోనునట్లు, చైయిన్ ప్రేయర్స్, ప్రేయర్ వాక్స్, ఉపవాస ప్రార్థనలు, హోల్ నైట్ ప్రేయర్స్ రెగ్యులర్‌గా జరుగునట్లు ప్రార్థించండి.

**సనత్ నగర్:** అందరికీ కాపుదల, మార్చి 26న జరిగిన మిషన్స్ ప్రోగ్రాంను బట్టి స్తుతించండి.

రెగ్యులర్‌గా బైబిల్ స్టడీస్, యంపిసిలు జరుగునట్లు, ఏప్రిల్ 4న వాలెడిక్టరీ ప్రోగ్రాం, నూతన కమిటీ మెంబర్స్, సిస్టర్ భానుకు మంచి ఆరోగ్యం నిమిత్తం ప్రార్థించండి.

**ఓయూ:** డిటికి హాజరైన విద్యార్థులు, రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

బాయ్స్ మధ్య పరిచర్య వృద్ధిచెందునట్లు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్, ఫ్యామిలీస్ అందరూ పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి.

**శంకర్ పల్లి:** నూతనంగా ప్రారంభించబడిన ఇబియస్, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇజియఫ్‌ను బట్టి స్తుతించండి.

డేవిడ్, ప్రదీప్‌ల పరీక్షా ఫలితాలు, విద్యార్థులు యుఇయస్ఐ విజన్‌ను అర్థం చేసుకొనునట్లు, బైబిల్ స్టడీస్ ఫలభరితంగా రెగ్యులర్‌గా జరుగునట్లు ప్రార్థించండి.

**మల్కాజ్‌గిరి:** సంజనాకు క్యాంపస్ ప్లేస్మెంట్, విద్యార్థి విద్యార్థినీలకు రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

ఇబియస్‌కు హాజరయ్యే విద్యార్థి విద్యార్థినీల రక్షణ, ప్రభుత్వ కళాశాల, బాయ్స్ హాస్టల్‌ను రీచ్ అయ్యి ఇబియస్ ప్రారంభించుటకు ప్రార్థించండి.

**మహేశ్వరం:** రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

నూతనంగా గ్రాడ్యుయేట్స్ చేర్చబడునట్లు, ప్రస్తుతం ఉన్న విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** సిస్టర్ గోవర్ధనికి హెచ్1బి వీసా వచ్చినందుకు, గత పది సంవత్సరాలలో బ్రదర్

నాగరాజు, సిస్టర్ ఉమా కుటుంబం చేసిన పరిచర్య, కొంపల్లిలో వారికి దేవుడిచ్చిన గృహంలోకి మారినందుకు స్తుతించండి.

కూకట్‌పల్లి జోన్‌లోని అన్ రీచ్డ్ కళాశాలలు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ ఉద్యోగాలు, వివాహాల కొరకు ప్రార్థించండి.

**వనస్థలిపురం:** ఇంతవరకు దేవుని కాపుదల, నడిపింపు, సిస్టర్ సంగీత మనోజ్‌కు దేవుడు అనుగ్రహించిన కుమారుని బట్టి స్తుతించండి.

సిస్టర్ నిరీషాకు సుఖమైన ప్రసవం, తల్లి, బిడ్డ క్షేమం కొరకు, విద్యార్థి విద్యార్థినీల మధ్య పరిచర్య కొరకు ప్రార్థించండి.

**ఘట్‌కేసర్:** చక్కగా జరిగిన పిక్నిక్ ప్రోగ్రాం, పరిచర్యలో ఇంతవరకు దేవుని సహాయమును బట్టి స్తుతించండి.

బైబిల్ స్టడీస్, యంపిసిలు రెగ్యులర్‌గా జరుగులాగున, ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధపడుతున్న వారి కొరకు, బ్రదర్ స్వామి, సిస్టర్ లలిత కుటుంబానికి దేవుడు సంతానం దయచేయులాగున ప్రార్థించండి.

**హైటెక్ సిటీ:** రెగ్యులర్‌గా జరుగుతున్నా ఇబియస్, పరిచర్యలో అందరూ చురుకుగా పాల్గొనుచున్న దానిని బట్టి స్తుతించండి.

జరగనున్న మిని ఇసి, డిటి క్యాంప్స్‌కు విద్యార్థుల లభ్యత, బ్రదర్ శ్రీకాంత్ వివాహం, గ్రాడ్యుయేట్స్, సింగిల్ గ్రాడ్యుయేట్స్‌ల ఉద్యోగాలు, వివాహాలు, సిస్టర్ సునీత ఉద్యోగం కొరకు ప్రార్థించండి.

**ఖైరతాబాద్:** రెగ్యులర్‌గా ఇయు ఇజియఫ్ బైబిల్ స్టడీస్ జరుగుతున్న దాన్ని బట్టి స్తుతించండి.

డిటి క్యాంపుకు విద్యార్థుల సిద్ధపాటు, గ్రాడ్యుయేట్స్‌కు మంచి ఆరోగ్యం, నూతన కమిటీ ఏర్పాటు, బ్రదర్ శ్రీకాంత్‌కు ప్రాజెక్ట్ వచ్చులాగున ప్రార్థించండి.

**ఏయూ జోన్:** హాస్టల్స్‌లో రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్, మంత్లీ కంబైన్డ్ గ్యాదరింగ్స్‌ను బట్టి స్తుతించండి.

సిస్టర్ రోహిణి ఆరోగ్యం, ఈ– క్యాంప్ ప్లానింగ్, విద్యార్థుల పరీక్షల కొరకు ప్రార్థించండి.

**హయత్ నగర్:** అందరికీ దేవుని కాపదల, నూతనంగా లభించిన విద్యార్థినీల కాంటాక్ట్స్, రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్, వార్షిక ప్రణాళిక చక్కగా అమలు, కళాశాలలో జరిగిన ప్రేయర్ వాక్స్‌ను బట్టి స్తుతించండి.

పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ అందరూ చురుకుగా పాల్గొనునట్లు, టెన్త్, ఇంటర్ పరీక్షా ఫలితాలు, గ్రాడ్యుయేట్స్ పిల్లల చదువులు, ఆరోగ్యం, రక్షణ, విద్యార్థులు రెగ్యులర్‌గా బైబిల్ స్టడీస్‌కు వచ్చునట్లు, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థుల గివింగ్, గ్రాడ్యుయేట్స్, విద్యార్థులు క్రమంగా క్వయిట్ టైం కలిగి ఉండునట్లు, గ్రాడ్యుయేట్స్ ఉద్యోగమును, పరిచర్యను, కుటుంబమును బ్యాలెన్స్ చేసుకొనునట్లు మరియు విద్యార్థులు పరిచర్యను, స్టడీస్‌ను బ్యాలెన్స్ చేసుకొనునట్లు, పనిలో, కళాశాలలో సాక్ష్యాన్ని కలిగి ఉండునట్లు, నూతన గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ ఇజియఫ్‌కు చేర్చబడునట్లు, లేడీ గ్రాడ్యుయేట్ హెల్పర్ కొరకు, నూతన కమిటీ ఏర్పడునట్లు, విద్యార్థులు దేవుని మీద ఆధారపడునట్లు ప్రార్థించండి.

**కొంపల్లి:** బ్రదర్ సతీష్ టిసియస్ లో దేవుడు ఇచ్చిన ఉద్యోగం, పరీక్షలు మంచిగా రాసిన ఎఫ్రాయిం, స్టీఫెన్, జోనాతాన్ రాయ్‌కు ఆస్ట్రేలియా వీసా వచ్చినందుకు, జస్టిన్‌కు బిటెక్ థర్డ్ ఇయర్‌లో వచ్చిన మంచి జిపిఏ, డిప్లమా కళాశాలలో లభించిన మూడు కాంటాక్ట్స్‌ను బట్టి స్తుతించండి.

జస్వంత్ కిరణ్ రక్షణ, జస్వంత్, నిఖిల్ చదువులు, సిస్టర్ నీలిమ ఆరోగ్యం, జస్టిన్ రాయ్ ఉన్నత చదువులు, ప్లేస్మెంట్, పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న సతీష్, డైజీ రాయ్, నిస్సీ షారోన్, హేమంత్ కెరీర్, ఎఫ్రాయిం ఇంటర్ పరీక్ష ఫలితాలు, జాషువా తల్లికి మంచి ఆరోగ్యం, బ్రదర్ సతీష్ ఆత్మీయ ఎదుగుదల, ఆనీ ఆరోగ్యం, సిస్టర్ నాగలక్ష్మి ఆత్మీయ ఎదుగుదల, సిస్టర్ పావని వరప్రసాద్‌కు సుఖమైన ప్రసవం, ఎఫ్రాయిం డిగ్రీ కళాశాలలో అడ్మిషన్, సిఏ ఫౌండేషన్ పరీక్ష, డిప్లమా కళాశాలలో ఇబియస్ ప్రారంభం, మేడ్చల్, ఆల్వాల్, మైసమ్మగూడలో రెగ్యులర్‌గా బైబిల్ స్టడీస్ జరుగునట్లు ప్రార్థించండి.

**ఐడిపియల్:** గత విద్యా సంవత్సరంలో పరిచర్యలో దేవుని నడిపింపు, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ అందరికి దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

నూతన కమిటీ చక్కగా పనిచేయునట్లు ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. వేణు
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్: ఖమ్మం - సహో. రవి
వరంగల్ - సహో. రామకృష్ణ
స్టాఫ్ :
వరంగల్ - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి
ఖమ్మం - సహో.పి.నాగేశ్వరరావు & సహోదరి దీప్తి

**వరంగల్:** ఇంతవరకు దేవుని నడిపింపు, సిస్టర్స్ రుఖ్మల, శ్రేష్టల ఆరోగ్యం, జరిగిన వన్డే రిట్రీట్, ప్రత్యేక ప్రోగ్రాములను బట్టి స్తుతించండి.

డిటి క్యాంప్, నూతన కమిటీ ఏర్పాటు, ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ సెమ్ ఎగ్జామ్స్, వారి భవిష్యత్తు, టియస్ పియస్సీ పరీక్షలకు సిద్ధపడుతున్న వారి కొరకు, రెగ్యులర్‌గా యంపిసిలు, ఇబియస్‌లు జరుగునట్లు, విద్యార్థుల చదువులు, ఆరోగ్యం, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ ఉద్యోగాలు, ప్రయాణాలు, పిల్లల ఆరోగ్యం, సిస్టర్స్ లీనా, మౌనిక, దివ్య, బ్రదర్ అరుణ్‌ల వివాహాల కొరకు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. పి. ఆనంద్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ - సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)
కరీంనగర్ - సహో.డి.రాము
స్టాఫ్ :
కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
నిర్మల్: - సహో. సి.రఘుపతి & సహోదరి ఎన్.సుచిత
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్:
మంచిర్యాల - సహో. కె.కిరణ్ కుమార్
స్టాఫ్ కో-ఆర్డినేటర్: జగిత్యాల - సహోదరి పి.జ్యోతి

**హుస్నాబాద్:** చక్కగా జరిగిన టెస్టమోని రిట్రీట్, ఉమెన్స్ డే ప్రోగ్రాం, గత విద్యా సంవత్సరంలో జరిగిన టెస్టమోని పరిచర్యను బట్టి స్తుతించండి.

నూతన కమిటీ ఏర్పాటు కొరకు ప్రార్థించండి.

**కాటారం:** అందరికీ దేవుని కాపుదల, రెగ్యులర్ గా జరుగుతున్న ఉదయకాల ప్రార్థనలను బట్టి స్తుతించండి.

ఔట్ గోయింగ్ విద్యార్థుల భవిష్యత్తు, జరగనున్న యల్‌టి క్యాంపు కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** రెగ్యులర్‌గా జరుగుతున్న బిబియస్, ఉదయకాల ప్రార్థనలు, చక్కగా జరిగిన టెస్టమోని రిట్రీట్‌ను బట్టి స్తుతించండి.

యల్‌టి క్యాంపుకు హాజరయ్యే విద్యార్థులు, స్పీకర్స్‌ల సిద్ధపాటు, ప్రయాణాల కొరకు ప్రార్థించండి.

**మెట్‌పల్లి, జగిత్యాల డివిజన్:** అందరికీ దేవుని కాపుదల, రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

మెట్‌పల్లిలో బైబిల్ స్టడీస్ ప్రారంభించుటకు కాంటాక్ట్స్ లభించినట్లు, జబితాపూర్‌లో రెగ్యులర్‌గా బైబిల్ స్టడీస్ జరుగునట్లు, సింగల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, సిస్టర్ మాధురి తల్లి ఆరోగ్యం, ఆర్థిక అవసరాల కొరకు ప్రార్థించండి.

**లక్సెట్టిపేట:** విద్యార్థులు పరీక్ష చక్కగా రాయడానికి దేవుని సహాయం, అందరికీ మంచి ఆరోగ్యం, నూతన కమిటీ ఏర్పాటు అయినందుకు స్తుతించండి.

మే 1 నుండి 6 వరకు జరగనున్న యల్‌టి క్యాంపు, ఇజియఫ్ రెగ్యులర్‌గా జరుగునట్లు ప్రార్థించండి.

**నిర్మల్:** రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్, బ్రదర్ అజయ్ లక్ష్మణచందా నందు వరల్డ్ విజన్‌లో చేరినందుకు, స్టాఫ్ బ్రదర్ నెహెమ్యా చక్కగా జరిగి నందుకు స్తుతించండి.

మే 1 నుండి 6 వరకు జరగనున్న యల్‌టి క్యాంపు, కుంటాలను రీచ్ అవునట్లు, అన్నిచోట్ల బైబిల్ స్టడీస్ కొనసాగునట్లు ప్రార్థించండి.

**మందమర్రి:** దేవుడు గ్రాడ్యుయేట్స్‌కు ఇచ్చిన మంచి ఆరోగ్యం, పరిచర్యకు ద్వారాలు తెరవబడుతున్నందుకు స్తుతించండి.

బ్రదర్ ప్రవీణ్ వివాహం, ఇజియఫ్ రెగ్యులర్‌గా జరుగునట్లు ప్రార్థించండి.

**ఆసిఫాబాద్:** రెగ్యులర్ బైబిల్ స్టడీస్, బెన్ దోర్స్‌లో ఇబియస్ ప్రారంభమైనందుకు స్తుతించండి.

ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగునట్లు ప్రార్థించండి

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
నల్గొండ - సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ - సహో. వెంకటస్వామి
స్టాఫ్ :
మహబూబ్‌నగర్ - సహో. రాజ్ కుమార్
నల్గొండ - సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**హుజూర్ నగర్:** అందరికీ దేవుని కాపుదల,

చక్కగా జరిగిన ప్రోగ్రామ్స్, స్రవంతికి క్యాంపస్ ప్లేస్మెంట్ వచ్చినందుకు, సిస్టర్ రష్మీ ఫ్యామిలీ వేలో ఉన్నందుకు, రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్, యల్‌టి క్యాంపుకు హాజరైన విద్యార్థులను బట్టి స్తుతించండి.

వార్షిక ప్రణాళిక లోని మిగిలిన కంబైన్డ్ గ్యాదరింగ్ ప్రోగ్రామ్స్, జరగనున్న ప్రోగ్రామ్స్, కమిటీ మెంబర్స్ ట్రైనింగ్ క్యాంప్‌కి గ్రాడ్యుయేట్స్ హాజరగునట్లు, సిస్టర్ రష్మీకి సుఖ ప్రసవం, సిస్టర్ రాణికి సంతానం, బ్రదర్ సాత్విక్‌కు ఉద్యోగం, విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్, వారి పిల్లల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**మిర్యాలగూడ:** రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

రమ్య, శృతి, స్వప్న, సిరివెన్నెల, భవాని, శిరీష, ప్రణతి, అంజలి, శామ్యూల్, జెఫ్రూన్‌ల ఇంటర్ ఫలితాలు, బ్రదర్ జాకబ్ కుటుంబానికి ఆదరణ, బిలీవింగ్ స్టూడెంట్స్ యుఇయస్ఐ విజన్‌ను అర్థం చేసుకొని పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు ప్రార్థించండి.

**సూర్యాపేట:** ఇంతవరకు దేవుని నమ్మకత్వం, విద్యార్థినీలకు జరిగిన వన్డే రిట్రీట్‌ను బట్టి స్తుతించండి.

వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థుల కొరకు, విద్యార్థులు విశ్వాసంలో స్థిరంగా నిలుచునట్లు ప్రార్థించండి.

**గద్వాల్:** చక్కగా జరుగుతున్న విద్యార్థినీల పరిచర్య, 13 సంవత్సరాల తరువాత బ్రదర్ ఆగస్టిన్ కుటుంబానికి దేవుడు అనుగ్రహించిన కుమారుని బట్టి స్తుతించండి.

బాయ్స్ పరిచర్య ప్రారంభించబడునట్లు, అర్థవంతంగా, ఫలభరితంగా ఇబియున్ జరుగునట్లు ప్రార్థించండి.

**భువనగిరి:** అందరికీ దేవుని కాపదలను బట్టి స్తుతించండి

రెగ్యులర్‌గా, ఫలభరితంగా, బిబియున్, ఇబియున్, యంపిసిలు జరుగునట్లు, విద్యార్థుల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, స్థానిక విద్యార్థుల కాంటాక్ట్స్ లభించు నట్లు, ఔట్‌గాన్ విద్యార్థుల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ కెరియర్, వివాహాలు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యను, ఉద్యోగాలను బ్యాలెన్స్ చేసుకొనునట్లు, కుటుంబ ఆర్థిక అవసరాలు తీర్చబడునట్లు, పిల్లల చదువులు, ఎదుగుదల, వార్షిక ప్రణాళిక అమలు, సిస్టర్స్ కృప, నర్మదా, గ్రేస్‌ల ఆరోగ్యం, బ్రదర్ వెస్లీ తల్లి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
నిజామాబాద్ – సహో. బి. విజయ్ కుమార్
మెదక్ – సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్ :
సంగారెడ్డి – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉషా
కామారెడ్డి–సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి
స్టాఫ్ కో–ఆర్డినేటర్: సిద్ధిపేట – సహో. పి.శివ కుమార్

**జహీరాబాద్:** గత విద్యా సంవత్సర పరిచర్యలో దేవుని కృప, జెస్సికు ఆరోగ్యమును బట్టి స్తుతించండి.

విద్యార్థులు ఆత్మీయంగా ఎదుగునట్లు, పరీక్షలు, గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ ఎదుగుదల, పరిచర్యలో ఇన్వాల్‌మెంట్, యంపిసిలు అర్థవంతంగా, ఫలభరితంగా జరుగునట్లు, ఔట్ గోయింగ్ స్టూడెంట్స్ పరిచర్యకు అటాచ్ అవునట్లు, వచ్చే విద్యా సంవత్సరంలో పరిచర్యలో దేవుని నడిపింపు, బ్రదర్ సుధాకర్ తండ్రికి మంచి ఆరోగ్యం, సోరియాసిస్‌తో బాధపడుతున్న తేజు సోదరికి స్వస్థత, జెస్సి కంటి రిపోర్ట్స్ నార్మల్‌గా వచ్చునట్లు ప్రార్థించండి.

**ఆర్మూర్:** రెగ్యులర్‌గా జరుగుతున్న గార్ల్స్ బైబిల్ స్టడీస్, కాంటాక్ట్ సెంటర్ భీమగల్‌లో గ్యాదరైన గ్రాడ్యుయేట్స్‌ను బట్టి స్తుతించండి.

లోకల్ స్టూడెంట్స్‌ను బలపరచుటకు, బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ బ్రదర్స్ శ్యామ్, రవి, అరుణ్, సిస్టర్ సంధ్యాల వివాహాలు, ఇజియఫ్ రెగ్యులర్‌గా జరుగునట్లు మరియు విజన్ అర్థం చేసుకొని పనిచేయుటకు ప్రార్థించండి.

**బోధన్:** బోధన్‌లో ఇజియఫ్ ప్రారంభం, నర్సింగ్ కళాశాల విద్యార్థినీలకు రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్, బాయ్స్‌కు బ్రదర్ ఆంద్ర్యూ గృహంలో బైబిల్ స్టడీస్ జరుగుతున్నందుకు,

మంత్లీ అవసరాలు తీర్చబడుతున్నందుకు స్తుతించండి.

పరిచర్య స్థిరపరచబడునట్లు, వచ్చే విద్యా సంవత్సర పరిచర్య, అర్థవంతంగా, ఫలభరితంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు ప్రార్థించండి.

**నిజామాబాద్ జోన్ 2:** నూతనంగా లభించిన 12 మంది స్టూడెంట్ కాంటాక్ట్సను బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్, సీనియర్ విద్యార్థులు సెట్ భాగంగా నూతన చేర్చబడిన విద్యార్థులను ఆత్మీయంగా పెంచునట్లు ప్రార్థించండి.

**పఠాన్‌చెరువు:** అందరికి దేవుని కాపుదల, సుజిత్‌కు దేవుడిచ్చిన మంచి ఆరోగ్యం, రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థినీల పరిచర్య వృద్ధి, బ్రదర్ రవికి ఉద్యోగం, జరగనున్న పిక్‌నిక్, వాలెడిక్టరీ ప్రోగ్రామ్స్ బ్రదర్ రాఖేష్ ఈసెట్ పరీక్ష కొరకు ప్రార్థించండి.

**నిజామాబాద్ జోన్ 1:** చక్కగా జరిగిన కంబైన్డ్ గ్యాదరింగ్, యంపిసిలు రెగ్యులర్ జరుగునట్లు చొరవ, ఇంటర్, డిగ్రీ మొదటి సం॥ పరీక్షా ఫలితాలను బట్టి స్తుతించండి.

సెకండ్ లైన్ లీడర్స్‌ను తర్ఫీదు చేయడానికి, విద్యార్థినీల పరిచర్య బలపరచబడునట్లు, హాజరు కాని విద్యార్థులకు మరొక డిటి కలిగియుండునట్లు, ఔట్ గోయింగ్ విద్యార్థుల కెరీర్, ప్రేయర్ సెల్స్ చక్కగా జరుగునట్లు, విద్యార్థులు, గ్రాడ్యుయేట్ ఫ్యామిలీస్ ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** జరిగిన వన్డే ఫెలోషిప్ రిట్రీట్, సిస్టర్ ప్రమీలకు దేవుడిచ్చిన ఆరోగ్యమును బట్టి సుత్తించండి.

జరగనున్న యల్‌టి క్యాంపు, గ్రాడ్యుయేట్స్‌కు, విద్యార్థులకు చక్కని ఆరోగ్యం, పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, మే 8న జరగనున్న బ్రదర్ ఆశోక్, సిస్టర్ పద్మాల గృహ ప్రవేశం కొరకు ప్రార్థించండి.

## ADOPTED STATES

### Bihar

**Praise God for**

1. Ms. Sunita from Purnea joined as the Bihar EGF coordinator.
2. The Bihar State Council was conducted successfully.
3. EV retreat conducted at Gaya and Sitamarhi
4. EBS was initiated at Hisua.
5. A mini-DT camp was conducted in Patna; 11 students attended.
6. A premarital counselling programme was conducted in Patna; 23 people attended.

**Pray for**

1. SVP: Students and graduates from Telangana coming for a Bihar field visit
2. EV camp at NWR and NER in June and July.
3. Regional Prathna Yatra in NE and SW regions.
4. Students preparing for the NEET exam.
5. A suitable place to buy for Bihar EGF.
6. Suitable life partners for unmarried graduates.
7. Job openings for unemployed graduates.
8. Need for tent makers in focus cities.
9. Need for staff in all three regions.

### Jharkhand

**Praise God for**

1. LTC was held in the month of March, 5–9, and 13 students attended.
2. DTC was held on March 9–12, and 16 students attended.
3. A mission retreat was held on March 25 at Dumka, where 33 students attended.
4. New Coordinator Sister Malti Kol joined as a coordinator in Dumka.
5. A local leaders meeting was held April 14–16, where 37 participants attended from four states: Bihar, Jharkhand, Odisha, and Chattishgarh.

**Pray for**

1. Joining of the new state EC secretary.
2. The state EC meeting.
3. Purchasing Tally software for office computer.

**జూన్ నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు మే 10వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు.**

ప్రియమైన **యుఇయస్ఐ–టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

“మిక్కిలి కొంచెములో నమ్మకముగా ఉండువాడు ఎక్కువలోను నమ్మకముగా ఉండును. మిక్కిలి కొంచెములో అన్యాయముగా ఉండువాడు ఎక్కువలోను అన్యాయముగా ఉండును. కాబట్టి మీరు అన్యాయపు సిరి విషయములో నమ్మకముగా ఉండనియెడల సత్యమైన ధనమును ఎవరు మీ వశము చేయును? మీరు పరుల సొమ్ము విషయములో నమ్మకముగా ఉండనియెడల మీ సొంతమైనది మీకు ఎవడిచ్చును?” (లూకా 16:10–12).

అమెరికా దేశంలో నిర్వహించిన సర్వే ప్రకారం, ఒక సంస్థ ప్రగతిలో నమ్మకమైన ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తారు అని వెల్లడిపరచారు. 64 శాతం మంది ఉద్యోగులు వారి పనిలో సంతృప్తిగా ఉండాలంటే సంస్థ యాజమాన్యానికి ఉద్యోగులకు మధ్య నమ్మకముండాలి అంటారు. నమ్మకమైన ఉద్యోగుల వలన 12 శాతం ఎక్కువ ఉత్పత్తి సాధించవచ్చు అని సర్వే తెలియజేస్తుంది. నమ్మకమైన ఉద్యోగులు అంత త్వరగా ఉద్యోగాన్ని మార్చరు. నమ్మకమైన ఉద్యోగులు సంస్థ లక్ష్యాలు, ఉద్దేశాలు నెరవేర్చడానికి మరియు ఉద్యోగ వాతావరణాన్ని ఆహ్లాదకరంగా ఉంచడానికి ఇష్టపడతారు. బైబిల్ ప్రతి విశ్వాసిని నమ్మకమైన దాసుడుగా, నమ్మకమైన ఉద్యోగిగా ఉండాలని చెప్తుంది. ప్రతి విశ్వాసి చిన్న చిన్న విషయాలలో పరీక్షించబడతారు. సాధారణంగా, మన దృష్టి పెద్ద బాధ్యతల మీద ఉంటుంది. కానీ బైబిల్ కొంచెంలో నమ్మకంగా ఉండాలని చెప్తుంది. ప్రతి విద్యార్థి వారికి అప్పగించిన పని మీద శ్రద్ధ ఉంచి దానిని నమ్మకంగా పూర్తి చేయాలి. నీకు పాటల పాడే బాధ్యత, ప్రేయర్ సెక్రెటరీ బాధ్యత లేదా కోశాధికారి బాధ్యత, ఇలా ఏ బాధ్యత ఇచ్చిన దానిని నమ్మకంగా పూర్తి చేయాలి. “నమ్మకమైన వాడు తన యజమానుల హృదయమును తెప్పరిల్ల జేయును” (సామె 25:13). నమ్మకమైన వాడు ఔషధమువంటివాడు, నమ్మకమైనవానికి దీవెనలు మెండుగా కలుగును. ధనవంతుడగుటకు ఆతురపడువాడు శిక్షనొందకపోడు. నమ్మకముగా ఉండటం కష్టమే కానీ ఇష్టపడితే అనేక మేలులు కలుగును. మనకు అప్పగించిన పనిలో నమ్మకంగా ఉండడానికి దేవుడు సహాయం చేయును గాక.

**ప్రశ్న:** మా ఇజియఫ్ అకౌంట్ బాలన్స్‌ను జీరో చేయాలని అనుకొంటున్నాం, ఎక్కడ అవసరముంది?
**జవాబు:** మీ ఇజియఫ్ అకౌంట్ బాలన్స్‌ను జీరో చేసి, స్టడీ సెంటర్‌లో మిగిలిని పనుల నిమిత్తం పంపగలరు.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిన దానిని బట్టి
2. జార్ఖండ్, పంజాబ్ మరియు బీహార్ రాష్ట్రల పరిచర్య నిమిత్తం సపోర్ట్ పంపగలిగిన దానిని బట్టి

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు

సురేష్ అర్జా

**ప్రార్థించండి**

1. పెరిగిన మన రాష్ట్ర బడ్జెట్‌కు (9.7 లక్షలు) అనుగుణంగా అన్నీ ఇజియఫ్స్ కాంట్రిబ్యూషన్ పెంచులాగున
2. స్టడీ సెంటర్‌లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు నిమిత్తం
3. స్టడీ సెంటర్‌లో ప్రింటింగ్ మరియు జిరాక్స్ పనుల నిమిత్తం నూతన ప్రింటర్ కొనుగోలు కొరకు

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 9.7 Lacs. | | | |
|---|---|---|---|
| Apr-23 | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| General Contribution | 7,99,758.00 | Field Staff Salary | 3,97,683.68 |
| Staff Support | 7,000.00 | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,54,358.00 |
| | | Office Staff Salaries | 81,487.56 |
| | | Office Staff Reimbursement (HRA,MA,TA) | 38,626.00 |
| | | Missionary Upholders Trust (Payable) | 3,400.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Jharkhand State Support | 8,000.00 |
| | | Panjab State Support | 10,000.00 |
| | | Gratuity Fund | 18,577.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Repairs &Maintenance | 15,337.80 |
| | | Staff Welfare | 25,287.96 |
| Total | 8,06,758.00 | Total | 8,06,758.00 |
| OTHER FUNDS | | | |
| RECEIPTS | Rs. | PAYMENTS | Rs. |
| UESI (Support from EGF's) | 2,06,780.00 | UESI | 2,06,780.00 |

# నిలకడగా

నిలకడగా కొనసాగెదమా
పరిశుద్ధ లేఖనములయందు
అలయక అనుభవ జ్ఞానముతో
పలువిధముల ఫలియించెదమా

1. ఆత్మ ప్రేరితము – దైవాత్మ శక్తి పూరితము
నిత్యము వెలుగును ప్రసరించున్ – ఇల
సత్యపు బాటలో నడిపించున్

2. ఆదియందలి వాక్యం – శరీరధారిగ వేంచేసెన్
ఆత్మఖడ్గము విభజించున్ – యిక
అపవాదిని – ఎదిరించెదమా

3. ఉపదేశించెదము – ఖండించి తప్పును సవరించి
అపవిత్రతను విడనాడే – నిజ
నైతిక విలువలు నేర్పెదమా

4. వినుటకు వేగిరము – అంగీకరించెడి సాత్వికము
అనుదిన వాక్యపు ఆచరణే – మన
ధన్యత భాగ్యం – ఈ ధరలో

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.

(For Private Circulation)